తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
04 సెప్టెంబర్ 2025
పేజీలు : 10






## రెవెన్యూ - అటవీ హద్దుల సమస్యతో
# అడవి కాచిన హక్కులు

### శాపంగా మారిన క్లాసిఫికేషన్ సమస్యలు - భూభారతి సదస్సుల్లో భారీగా అర్జీలు

**వనపర్తి,సెప్టెంబర్ 03 (జనంసాక్షి):** ప్రభుత్వాలు మారినా, పథకాల పేర్లు మార్చినా దశాబ్దాలుగా రైతున్నల తల రాతలు మారడం లేదు. అధికారాన్ని చేజిక్కించు కోవడానికి ఆర్భాటపు హామీలు ఇవ్వడం, వాటిని అమలు చేయడానికి మీనమేషాలు లెక్కపెట్టడం పరిపాటిగా మారింది. ఆర్థికాంశాలు కానప్పటికీ భూములకు సంబందించిన సమస్యలను పరిష్కరించడంలో పాలకులు సదా విఫలం అవుతున్నారని రైతు సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. భూభారతిపై పెంచుకున్న ఆశలు రాష్ట్రంలో అటవీ రెవిన్యూ శాఖలకు చెందిన భూముల సరిహద్దుల సమస్య రైతులపై ప్రభావం చూపుతున్నది. సాగు భూముల సమీపంలోనే అటవీ భూములు ఉండడం, సర్వే నెంబర్లు ఒకే మాదిరిగా ఉండడం, వాటిని సబ్ డివిజన్లుగా చేయకపోవడం సమస్యను జటిలం చేస్తోంది. అడవులకు ఆనుకొని అన్ని భూ ముల విస్తీర్ణాలను అటవీ భూములుగా రెవిన్యూ రికా ర్డుల్లో చూపుతు న్నారు. దీంతో రెవిన్యూ భూములకు కూడా యాజమాన్యపు హక్కులు రాక అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. గతంలో పంపిణీ చేసిన భూములకు ల్యాండ్ క్లాసిఫికేషన్ వివరాలను తప్పుగా నమోదు చేయడం వల్లనే ఈ పరిస్థితులు నెలకొన్నాయని రెవిన్యూ సిబ్బంది అంటున్నారు. అటవీ రెవిన్యూ సరిహద్దుల సమస్యలు రెవిన్యూ రికార్డుల్లో క్లాసిఫికెషన్ వద్ద మిగులు భూములను లావుణీ అని పేర్కొనడం తదితర సమస్యలతో హక్కులు దక్కక ఇబ్బంది పడుతున్న రైతులు కొత్త రెవిన్యూ చట్టమైన భూభారతి వైపు చూస్తున్నారు. 2020 ఆర్ఓఆర్ ధరణిలో సరైన నిబంధనలు లేక హక్కులు పొందలేని బాధితులు భూభారతి 2025తోనైనా తమకు న్యాయం కలుగు తుందనే ఆశతో ఉన్నారు.మీరు సాగు చేస్తున్న భూములు మీకే అటవీ అంటూ మిగులు భూముల సర్ ప్లస్ ల్యాండ్ పట్టాలు జారీ అయ్యాయి కానీ మీ సర్వే నెంబరు అటవీ ప్రాంతంగా సూచిస్తున్నదని పలు జిల్లాల్లోని రైతులకు 2018లో హక్కులకు గండికొట్టడంతో రైతుల వద్ద ఉన్న పాతపాసు పుస్తకాలు పనికిరాకుండా పోయాయని తమ రైతులు మానసిక వ్యధకు గురవుతున్నారు.

#### 2.18లక్షల ఎకరాలకు స్పష్టత రావాలి

ఉమ్మడిమహబూబ్ నగర్, ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, నల్గొండ, నిజామాబాద్, మెదక్ జిల్లాల్లో అత్యధిక విస్తీర్ణంలో సరిహద్దు సమస్యలు ఉన్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా 2.18 లక్షల ఎకరాల భూములకు స్పష్టత రావాల్సి ఉందని అధికారిక సమాచారం.కాగా ప్రాజెక్టులు, రోడ్లు, రైల్వేలైన్ల నిర్మాణాలకు రైతుల నుంచి సేకరించిన భూములకు సంబంధించిన సర్వే నెంబర్ల విషయంలోను అస్పష్టత నెలకొంది. కొంత ప్రభుత్వానికి అప్పగించగా మరికొంత భూమిని నిషేధిత జాబితా (22ఏ)లో చేర్చారు. దీంతో పాసుబుక్కులు రావడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో ఉన్న భూమికన్నా ఎక్కువ విస్తీర్ణం రికార్డుల్లో నమోదై ఉంది. ఏ రైతులకు చెందిన భూమిని తొలగించాలో తేల్చే విధానం లేక ఇన్నేళ్ళు మిన్నకుండి పోయామని వన పర్తి మండల డిప్యూటీ తహసీల్దార్ చక్రపాణి తెలిపారు. ఆర్వోఆర్-2025 భూభారతి చట్టం ప్రకారం విచా రణ, అప్పీళ్ళు, సర్వేకు వెసులుబాటు కల్పించిందున దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేసే ప్రక్రియ కొనసాగుతోందని ఆయన వెల్లడించారు.



## కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ కుట్రలు

**మంత్రులు, జిల్లా కలెక్టర్లు, ఇతర అధికారులు క్షేత్ర స్థాయిలో తిరిగి యూరియా పరిస్థితులు తెలుసుకోవాలి**

**రైతులు నష్టపోతే ఈ జిల్లా నుంచి ఉద్యమం ప్రారంభం**

**మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**

**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 03 (జనం సాక్షి):** మహబూబ్ నగర్ జిల్లాలో ఓ వైపు ముఖ్యమంత్రి పర్యటిస్తున్న సమయంలో కూడా రైతులు యూరియా కోసం వరుసల్లో నిలబడిన పరిస్థితి నెలకొందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు సమస్యలను ఎండగడు తుంటే రాజకీయం చేస్తున్నారని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రైతులకు అందించాల్సిన ఎరువులను సకాలంలో అందించనప్పుడు ప్రభుత్వం ఉండి ఏం లాభమని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తుందని నిరసిస్తూ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కోడూరు చౌరస్తాలో ధర్నా చేపట్టారు. అనంతరం సమీపంలోని అప్పాయపల్లి పీఏసీఎస్ కేంద్రం వద్ద యూరియా పంపిణిని పరిశీలించారు . గత కొన్ని రోజులుగా యూరియా కోసం రైతులు ఆందోళన చేస్తున్న అధికారులు స్పందించడం లేదని మండిపడ్డారు. ఎన్ని ఎకరాలు ఉన్న రైతుకు ఒకటి.. రెండు సంచులు మాత్రమే ఇస్తున్నారని, కానీ.. రెండు నుంచి ఐదు ఎకరాలు వరకు పంట వేసిన రైతుల పరిస్థితి ఏంటో ఆలోచన చేయాలన్నారు.

---

## వికారాబాద్ రైల్వే పనులు వెంటనే చేపట్టాలి

### రైల్వే బోర్డు సమావేశంలో ఎంపి. డికె. అరుణ



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** కృష్ణ వికారాబాద్ రైల్వే లైన్ పనులు వెంటనే చేపట్టాలని పాలమూరు ఎంపి డికే. అరుణ రైల్వే అధికారులను ఆదేశించారు. బుధవారం సికింద్రాబాద్ రైల్ నిలయంలో తెలుగు రాష్ట్రాల ఎంపీలతో జరిగిన సౌత్ సెంట్రల్ యూ జర్స్ కన్సల్టేటివ్ హైలెవల్ సమావేశంలో ఆమె పాల్గొని ఉమ్మడి పాలమూరు జిల్లా రైల్వే ప్రాజెక్టులను ప్రస్తావిస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ఎంపి అరుణ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలో, పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రధాన సమస్యలను మీటింగ్ లో ప్రస్తావించి, అధికారుల దృష్టికి తీసు కెళ్లారు. ఎంపీ అరుణమ్మ ఇచ్చిన ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన అధికారులు, బోర్డు పరిశీలన తర్వాత అమలు చేస్తామని తెలిపారు. కృష్ణా - వికారా బాద్ రైల్వే లైన్ పనుల్లో పురోగతిపై ఆరాతీసి త్వరగా పనులు చేపట్టాలని ఆదేశించారు. ప్రయాణికుల అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని కాచిగూడ - రాయచూర్ వెళ్లే రైలు సమయాన్ని మరింత ముందు వచ్చేలా చూడాలని సూచించారు. అయినాపూర్ -చేగుంట వెళ్లే రూట్లో ఎన్ఐ ఆర్వోబి, మహబూబ్ నగర్ మూతి నగర్‌తో పాటు చాలా చోట్ల ఆర్వోబి లలో నీళ్ల నిండుతున్నాయి పరిష్కారం చూపాలనీ అన్నారు. మక్తల్ నియోజకవర్గం కృష్ణ రైల్వే స్టేషన్లో చెన్నై - ముంబై (ఎస్‌పిఎఫ్) రైలు ఆపాలని ప్రతిపాదించారు. అందుకు ప్రతిపాదనలు పరిశీలిస్తా మన్న రైల్వే అధికారులు తెలిపారు.



## శ్రీపురం పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

- విద్యార్థులతో కలిసి భోజనం
- మధ్యాహ్న భోజన నాణ్యతపై కలెక్టర్ ఆరా

**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన విద్యార్థుల్లో ఉత్సాహాన్ని, పాఠశాల సిబ్బందికి కూడా ప్రోత్సాహకరంగా నిలిచింది, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ జిల్లా మండల కేంద్రంలోని శ్రీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో ఆయన పాఠశాల పరిసరాలను పరిశీలించి, విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేశారు. భోజనం నాణ్యంగా ఉందా, మెనూ ప్రకారం ప్రతి రోజు సరైన వంటకాలు అందుతున్నాయా, అని విద్యార్థులను ప్రశ్నించి, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

## గ్రామ పాలన అధికారులకు 5న నియామక పత్రాలు




**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 3 జనం సాక్షి** ప్రభుత్వం ఇటీవల కాలంలో నిర్వహించిన గ్రామ పాలన ఆఫీసర్స్ ఎగ్జామ్స్‌లో ఉత్తీర్ణులైన లబ్ధిదారులకు సెప్టెంబర్ 5న నియామక పత్రాలను హైదరాబాద్‌లో ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదగా అందజేసేందుకు జిల్లాలో ఉత్తీర్ణత సాధించిన లబ్ధిదారుల నియమక పత్రాలు ఇచ్చేందుకు సన్నహక ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సిసిఎల్ ఉన్నతాధికారి లోకేష్ కుమార్ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని గ్రామ పాలన ఆఫీసర్స్ ఉత్తర్వుల నివేదిక పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జిల్లాలో 15 మండల పరిధిలో ఉన్న 228 గ్రామపంచాయతీల్లో 133 క్లస్టర్ ఉండగా అందులో 135 మంది ఎగ్జామ్స రాయగా... 109 మంది అభ్యర్థుల అర్హుల జాబితాను అధికారులు తయారు చేశారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ పాలన ఆఫీసర్స్ లుగా 81 మంది కి నియామక పత్రాలను ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. అర్హులైన లబ్ధిదారులను హైదరాబాదుకు తీసుకెళ్ళేందుకు పూర్తి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్, కలెక్టరేట్ పరిపాలనాధికారి భాను ప్రకాష్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, పలువురు పాల్గొన్నారు.



## పేద విద్యార్థులకు అండగా గూంజు సంస్థ

**నర్వ సెప్టెంబర్ 3 (జనంసాక్షి):**
నర్వ మండల పరిధిలో జంగంరెడ్డి పల్లి గ్రామంలో పాఠశాల విద్యార్థులకు గూంజు సంస్థ, బ్యాగులను పెన్నులను నోటు పుస్తకాలను పెన్సిలను ఎన్నో విలువైన ఆట వస్తువులను పిల్లలకు ఉచితంగా ఇవ్వడం జరిగింది. పేద విద్యార్థులకు చదువు భారం పడకుండా చిన్న సహాయం చేసేందుకు గ్రామ కార్యదర్శి విష్ణు చొరవతో గూంజు సంస్థ ముందుకు వచ్చి చిన్నపాటి సహాయం 65 గురు విద్యార్థులకు అందించినందుకు సంస్థ ప్రతినిధి వరదాసుకి కార్యదర్శి విష్ణుకి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉస్మాన్ కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ ప్రతినిధి వరదాసు మాట్లాడుతూ ఇట్టి చిన్నపాటి సహాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈకార్యక్రమంలో విద్యార్థుల తల్లి తండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలి

### ఉర్కొండ ఎంపీడీవో కృష్ణయ్య



**ఉర్కొండ సెప్టెంబర్ 03 (జనం సాక్షి)**
విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్య అందించాలని ఉర్కొండ ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. మండలంలోని ఉరుకొండ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటుట కొరకు తీయిస్తున్న పనులను పరిశీలించారు. పాఠశాల ప్రాంగాణంలో పండ్ల మొక్కలు, పూల మొక్కలు నాటి సుందరంగా తీర్చిదిద్దుటకు ప్రణాళికలు సిద్ధం చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులకు, పంచాయతీ కార్యదర్శిలకు సూచించారు. ఈ విషయమై చర్చించుటకు గ్రామస్థులతో ఈ వారంలో ఒక సమావేశం ఏర్పాటు చేయుటకు సూచించారు. తరగతి గదులను తనిఖీ చేసి విద్యా ర్థుల ద్వారా ఉపాధ్యాయులు క్రమం తప్పకుండ వస్తున్నారా, రోజువారీ అన్ని క్లాసులు జరుగుతున్నాయా, అర్థం అయ్యే రీతిలో విద్యా బోధన చేస్తున్నారా అనే వివరాలను తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారా అని వంట వారిని, ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అందరు ఉపాధ్యాయులతో సమా వేశం నిర్వహించి విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిం చుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, విద్యార్థులకు కావలసిన మౌళిక వసతులు సక్రమ నిర్వహణ జరగాలని, పాఠశాల విద్యార్థులను ప్రతిభా వంతులుగా తీర్చిదిద్దుటకు వ్యక్తిగత శ్రద్ధ వహించాలని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందానికి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రహీం( ప్రధానోపాధ్యాయులు), పాఠశాలల ఉపాధ్యాయులు, ఇబ్రహీం( పంచాయతీ కార్యదర్శి) కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని శోభాయాత్రకు సర్వం సిద్ధం

**పెద్ద శబ్దాలతో కూడిన డి.జె సౌండ్స్ నిషేధం**

**నిమర్జన సమయంలో సమయమనం పాటించాలి**

**శోభాయాత్ర, నిమర్జన సమయంలో సుమారు 800 మంది పోలీసుల బందోబస్తు**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

**సంగారెడ్డి ప్రతినిధి,సెప్టెంబర్ 03( జనం సాక్షి)**



జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో వినాయకుల నిమర్జనాలు జరగనున్న నేపధ్యలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సుమారు 800 మంది పోలీసులతో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ మాట్లాడుతూ.. గణేష్ శోభాయాత్ర వెళ్ళే మార్గంలో కరెంట్ వైర్ లేకుండా సంభందిత శాఖలకు అధికారులతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించడం జరిగిందన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయడం జరుగుతుందని అన్నారు. పలు ప్రధాన కూడళ్లలో, మజీద్, దర్గాలలు, చర్చీలపై రంగులు (గులాల్) పడకుండా ఎతైన బారికెట్స్‌తో పాలితిన్ కవర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శోభాయాత్రను వీక్షించడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రధాన కూడళ్లలో పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిమర్జనం జరిగే చెరువులు, కుంటల వద్ద నీళ్ళలోనికి దిగకుండా బారికెట్స్ ఏర్పాటు చేయించడం జరిగిందని, విగ్రహాలను నిమర్జనం చేయడానికి క్రేన్‌లను అందుబాటులో ఉంచడం జరిగిందని, ప్రమాదవశాత్తు అనుకోని ప్రమాదం జరిగిన తక్షణం స్పందించడానికి గజ-ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. సబ్-డివిజన్ల వారీగా డియస్పి లచే బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. అనుకోని సంఘటనలు ఎదురైనప్పుడు తక్షణం స్పందించి, గుంపును చెదరకొట్టడానికి స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, క్విక్ రియాక్షన్ టిమ్స్ సిద్దంగా ఉంటాయన్నారు. గణేష్ ఉత్సవ కమిటీ, మండప నిర్వాహకులు పోలీసు వారితో సహకరించవలసిందిగా ఎస్పీ సూచించారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

**నిజాంపేట్ ఆగస్టు 3 (జనం సాక్షి)**



విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి చెందిన సంఘటన నిజాంపేట్ మండలంలోని బాచేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో చోటు చేసుకుంది. బల్కంచెల్క్ తాండకు చెందిన మూడ్ రాజుకు చెందిన ఎద్దు మేతకోసం వెళ్లి ఎల్టి లైన్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో కుటుంబ యజమాని అక్కడే ఉండటంతో వెంటనే లైన్ మాన్ కిషన్, వెటర్నరీ డాక్టర్ గీతకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిర్వహించారు. మృతి చెందిన ఎద్దు విలువ రూ. 86 వేల ఉంటుందని బాధితుడు తెలిపారు. ప్రభుత్వ పరంగా ఆర్థిక సాయం అందజేయాలని యజమాని కోరారు.

## బైరంకొండలో ఘనంగా గణేష్ నిమజ్జనం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
నారాయణపేట మండలం బైరంకొండలో బుధవారం గణేష్ నిమజ్జనం ఉత్స వాలు ఘనంగా జరిగాయి. ఏడు రోజుల పాటు ప్రతిష్టించి న వినాయకులను విశేషంగా పూజించి మంగళవారం రాత్రి వినాయకులను విశేష అలం కరణలు చేసి నిమజ్జన ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపులో భక్తులు భజనలు, కోలా టాలు, నృత్యాలు చేస్తూ ఉల్లాసంగా నిర్వహించారు. వినాయకుల అలంకరణలో ఆపరేషన్ సిందూర్ అలంకరణ విశేషంగా ఆకట్టుకుంది. వి నాయకులను ఊరేగించి బుధవారం ఉదయం చెరువులో భక్తి శ్రద్ధ లతో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు మానసిక ఆరోగ్య వైద్య పరీక్షలు

**శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 3 (జనం సాక్షి)**
శ్రీరంగాపూర్ మండలంలో కస్తూరిబా గాంధీ బాలికల ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు మానసిక ఆరోగ్య వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానసిక ఆరోగ్య నిపుణురాలు డాక్టర్ పుష్పలత, పిహెచ్‌సి డాక్టర్ రాముడు, జిల్లా మానసిక ఆరోగ్య కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులకు మానసిక స్థితిపై పరీక్ష విధానము నిర్వహించారు. పరీక్షలో కొంతమంది విద్యార్థులకు వారి మానసిక స్థితిపై వారు రాసిన ఆన్సర్ల పై మానసిక ఆరోగ్య బృందం ప్రతి ఒక్కరికి విడివిడిగా మానసిక కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది మరియు కస్తూర్బా ప్రిన్సిపల్ వాణి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు తప్పని యూరియా తిప్పలు



**రాజాపూర్, సెప్టెంబర్ 3(జనంసాక్షి) :**
మండల పరిధిలో ని తిర్మలాపూర్, కల్లేపల్లి ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల దగ్గర యూరియా కోసం ఉదయం నుండి బారులు తీరిన రైతులు. ఒక పక్కన భర్త,మరోపక్క భార్య లైన్లో నిలబడ్డా రైతులకు యూరియా దొరుకుతుంది అనే నమ్మకం లేని పరిస్థితి ఏర్పడింది అని రైతులు బహిరంగంగానే అంటున్నారు. అప్పులు చేసి పంటలు వేస్తే పంటలు పండే సమయానికి వేయాల్సిన ఎరువులు దొరకపోతే రైతులము ఎలా బాగుపడతాం అని






రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## వినాయక నిమజ్జనంకు పకడ్బందీ ఏర్పాట్లు



### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 3 జనం సాక్షి**
వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా జిల్లాలో కొలువుదీరిన గణనాథులను నిమజ్జనం చేసేందుకు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఈ నెల 5, 6 తేదీలలో నల్ల చెరువు, అమ్మ చెరువులను వినాయక నిమజ్జనం కోసం అధికారులు కట్టదుట్టమైన ఏర్పాట్లు చేశారు. బుధవారం నల్లచెరువు పరిసరాలలో కట్టుదిట్టమైన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పరిశీలించారు. వనపర్తి పట్టణం, వనపర్తి మండలంలో 450 విగ్రహాలు ఉన్నట్లు టౌన్ ఎస్ఐ హరిప్రసాద్ తెలిపారు. ఏర్పాట్ల తీరుపై మున్సిపాలిటీ డిఈ మహమ్మద్ యూసఫ్ ను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనను చోటుచేసుకోకుండా అధికారులను అప్రమత్తం చేయాలని సూచిం చారు. చెరువులో ప్రమాద స్థలలు ఎక్కడెక్కడ ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. నిమజ్జన కార్యక్రమానికి కావలసిన సదుపాయాలు అన్నింటిని ఏర్పాటు చేయాలన్నారు. ముందస్తుగా సహాయక చర్యలు చేపట్టే వారికి కావలసిన సేఫ్టీ పరికరాలను సమకూర్చలన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ డిఈ మహమ్మద్ యూసఫ్, ఏఈలు, మున్సిపల్ సానిటేషన్ ఇంచార్జ్ స్పెక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి ఉన్నారు.

# నారాయణపేట బి కొడంగల్ ఎత్తిపోతలకు వ్యతిరేకం కాదు

## - రైతులకు ఎకరాకు రూ.35 లక్షలు ఇచ్చి ఆదుకోవాలి - మాజీ ఎమ్మెల్యే ఎస్.ఆర్.రెడ్డి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకా నికి బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేకం కాదని, ఈ పథకం వల్ల భూములు కోల్పోతున్న రైతులు కోరుతున్నట్లుగా ఎకరానికి 35 లక్షలు ఇచ్చి ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ నారాయణపేట బి కొడంగల్ ఎత్తిపోతల పథకంలో నారా యణపేట జిల్లాలోని మక్తల్, ఉట్కూర్, నారాయణపేట, దామరగిద్ద, మద్దూర్ మండ లాలకు మాత్ర మే ప్రయోజనం కలిగి మిగతా మండలాలకు చుక్కనీరు రానప్పటికీ బిఆర్ఎస్ పార్టీ ఈ ప్రాజెక్టుకు అడ్డు చెప్పడం లేదని, అదే సందర్భంలో నారాయణపేట జిల్లాలోని అన్ని మండలాలకు ప్రయోజనం కలిగే పాలమూరు బి రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని కూడా పూర్తి చేస్తే జిల్లా మొత్తం సస్య శ్యామలమవుతుందని అన్నారు. ఇప్పటికే 95 శాతం పూర్తయిన పాలమూరు బి



కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు రైతులకు ప్రలోభాలకు గురిచేసే ఉత్తి మాటలను కట్టబెట్టి ఇతర నియోజకవర్గాల్లో రైతులకు ఇచ్చి మాట నిలబెట్టుకొని ఆదుకోవాలని కోరారు.

**కవిత సస్పెన్షన్‌ను స్వాగతిస్తున్నాం...**
బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సస్పెన్షన్ను నారాయణపేట జిల్లా పార్టీ స్వాగతిస్తుందని జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి అన్నారు. ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు, కొనసాగి స్తున్న పార్టీ వ్యతిరేక కార్య భారత రాష్ట్ర సమితికి నష్టం కలిగించేలా ఉన్నాయనీ గుర్తించిన అధిష్ఠానం ఈ విషయాన్ని తీవ్రం గా పరిగణిస్తూ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధినే త కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారనీ తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కుటుంబ పార్టీ అని పదే పదే చెప్పుకునే కాంగ్రెస్, బిజెపి పార్టీలకు కవిత సస్పెన్షన్ ద్వారా ఇది కుటుంబ పార్టీ కాదనే విషయం కనువిప్పు కలుగుతుందని భావిస్తున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ఒక క్రమ శిక్షణ గల పార్టీ అని, ఇందులో తప్పు చేసిన వాళ్ళు ఎంత పెద్ద వాళ్ళు అయినా సరే పార్టీ నుంచి పక్కకు తప్పించడం జరుగుతుందనే విషయం కవిత సస్పెండ్ నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఇక పైన ఎవరు కూడా పార్టీ ఆదేశాలను దాటి ప్రవర్తించరాదని తెలిపారు.

## నారాయణపేటలో విద్యుత్ అంతరాయం

**నారాయణపేట, సెప్టెంబర్ 03 (జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కేంద్రంలో గురువారం ఉదయం తొమ్మిది గంటల నుండి యంత్రం నాలుగు గంటల వరకు జిల్లా కేంద్రంలో ట్రీ కటింగ్ మరియు గణేష్ నిమజ్జనం సందర్భంగా మున్సిపల్ శాఖ తరఫున ప్రతి విద్యుత్తు స్తంభానికి విద్యుత్ ప్లగ్ లు అమర్చుతున్నందున విద్యుత్ అంతరాయం ఉంటుందని పట్టణ విద్యుత్ శాఖ ఏఈ మహేష్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. 33/11 కె.వి. ఉప కేంద్రంలో ఉన్న సివిల్ లైన్, చిల్డ్రన్ హాస్పిటల్, వీ.ఐ.పి. ఫీడర్, యాదగిరి రోడ్డు , సత్యసాయి ఫీడర్ లలో తీగల వెంబడి ఉన్న ట్రీ కటింగ్ చేయనున్నందున పట్టణంలో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు. కావున ప్రజలు, వ్యాపారస్తులు ఈ అంతరాయానికి సహకరించాలని ఏఈ కోరారు.

## అక్రమ మైనింగ్ నిలిపివేయాలని వినతి



**కల్వకుర్తి సెప్టెంబర్ 03(జనం సాక్షి)**
కల్వకుర్తి మండలం జిలేళ్ళ గ్రామంలో అక్రమ మైనింగ్ నిలిపివేయాలని కల్వకుర్తి ఆర్డిఓ, ఎమ్మార్వో , జిలేళ్ళ పంచాయతీ సెక్రటరీకి జిలేళ్ళ గ్రామ యువకులు వినతిపత్రం అందజేశారు. గత ఐదు సంవత్సరాలు నుండి చెన్నయ్య గుట్ట, జుగుట్ట పరిసర ప్రాంతంలో భారీ యంత్రాల సహాయంతో, అక్రమ కరెంటు కనెక్షన్ల తో ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామపంచాయతీ రెవెన్యూ అధికారులు మైనింగ్ అధికారుల నుండి అనుమతులు తీసుకోవాల్సింది పోయి అక్రమంగా మైనింగ్ చేస్తున్నారు. దీనివలన చుట్టుపక్కల పశువులు వ్యవసాయ పొలాలు రోడ్లు ధ్వంసం అవుతున్నాయని వారు తెలిపారు. వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకొని గుట్టల పరిరక్షణ తీసుకోవాల్సిందిగా పై అధికారుల కు వినతి పత్రం అందించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కుమ్మరి బాలకృష్ణ, ముత్యాల నరేష్, కర్నాటి నరేష్, చిలుక రమేష్, కుమ్మరి సాయి, ఆంజనేయులు, నందు,చంటి, దేవేందర్,హరికృష్ణ, సాయి, తదితరులు ఉన్నారు.



## అండగా నిలిచిన ఆత్మీయులు



**మిడ్జిల్ సెప్టెంబర్ 3(జనం సాక్షి)**
ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న స్నేహితుడికి ఆత్మీయులు అండగా నిలిచారు. మండలంలోని బోయిన్ పల్లి గ్రామానికి చెందిన ఆకుల ప్రశాంత్ (24) కొన్ని రోజుల క్రితం విహార యాత్రలకు వెళ్లి కేరళ రాష్ట్రంలో కారు ప్రమాదంలో గాయపడి రెండు కాళ్లు ఒక చేతి విరిగిపోయి చికిత్స తీసుకుంటున్నాడు. గమనించిన గ్రామంలోని ఆత్మ మిత్రులు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న స్నేహితునికి ఆసుపత్రి ఖర్చులకు గాను రూ, 18500 ఆర్థిక సహాయాన్ని చేశారు. సహాయం చేసిన మిత్రుల తరఫున రవీందర్, బంగారు, పరమేష్, వర్మ, శివ, అతని ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయాన్ని అందించారు.

## భోజనశాల ఉన్న భుజించేది ఆరుబయటే



**మిడ్జిల్ సెప్టెంబర్ 3 (జనం సాక్షి)**
మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భోజనశాల ఉన్న మధ్యాహ్న భోజన సమయంలో ఆరుబయటే కూర్చొని భోజనం చేస్తూ విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా, వసతులు కల్పించాలని దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం లక్షలు వెచ్చించి కట్టించిన భోజనశాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచకుండా పాఠశాల ఆవరణలో చెట్ల కింద వరండాలలో కూర్చోబెట్టి తినిపిస్తున్నారు. అధికారులు స్పందించి ఇప్పటికైనా పాఠశాల యజమాన్యం భోజనశాలను వినియోగించుకో పోవడానికి కారణం ఏంటో తెలుసుకొని విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చే విధంగా చూడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.






## పెన్షన్ దారులను గాలికి వదిలేసిన ప్రభుత్వం

**8 సంవత్సరాలుగా కొత్త పెన్షన్లు ఇవ్వడం లేదు**

**ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత**

**ఉప్పునుంతల, సెప్టెంబర్ 03 (జనం సాక్షి):**
మండలంలో వివిధ గ్రామాలలో సర్వేలు, పర్యటనలు చేసిన సందర్భంగా పింఛన్ల సమస్య ముందుకు రావడం జరిగింది. వితంతు మహిళలు, ఒంటరి మహిళలకు, వృద్ధాప్య, వికలాంగులకు గడిచిన 8 సంవత్సరాల నుండి పింఛన్లు కొత్తగా మంజూరు కావడం లేదు. దీన్ని నిరసిస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఉప్పునుంతల మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు పింఛన్లు రాని వారితో ధర్నా నిర్వహించి, ఎంపీడీవో కు వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతల నాగరాజు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వితంతు మహిళలకు రక్షణ పెన్షన్లు మంజూరు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని లేనిచో జిల్లాలో వితంతు మహిళలను సమీకరించి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కేసుముల్లా సైదులు, వెంకట్రాం నాయక్, వెంకటయ్య, మహిళలు లలిత, శివరాణి, సుగుణమ్మ, పార్వతమ్మ, లక్ష్మమ్మ, రేణుక, అలివేలు, నరసమ్మ, నిరంజన,కెవిపిఎస్ మండల నాయకులు పాతుకుల కొండలు, సున్నం కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు

## దేవాలయ గ్రిల్స్ ఏర్పాటుకు రూ.లక్ష అందజేత



రాజ్ కుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించిన నిర్వాహకులు

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీదేవి దేవాలయం చుట్టూ గ్రిల్స్ ఏర్పాటుకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఒక లక్ష రూపాయల చెక్కును బుధవారం దేవాలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్వాహకులు మాట్లాడుతూసరస్వతిదేవి దేవాలయాన్ని నిర్మాణం చేసుకున్నా, చుట్టూ గ్రిల్స్ లేకపోవడం వల్ల తరచూ దేవాలయంలోకి దుండగులు చొరబడి దొంతనాలకు పాల్పడ్డారని తెలిపారు. ఈ విషయాన్ని రాజ్ కుమార్ రెడ్డికి వివరించిన వెంటనే గ్రిల్స్ ఏర్పాటుకు లక్ష రూపాయలను అందజేయడం జరిగిందని వివరించారు. దీంతో పాటు దేవాలయంలో రాజ్ కుమార్ రెడ్డి సీసీ కెమెరాను ఏర్పాటు చేయించారని పేర్కొన్నారు. అంతకుముందు దేవాలయ నిర్వాహకులు శాలువతో రాజ్ కుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.

**గణపయ్యకు పూజలు చేసిన రాజ్ కుమార్ రెడ్డి**
వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మరికల్ మండల కేంద్రంలోని మరికల్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని మండపాన్ని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే రాజ్ కుమార్ రెడ్డి సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండప నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు రాజేష్, వెంకటరాంరెడ్డి, రామస్వామి, జైపాల్ రెడ్డి, కృష్ణయ్య, హరీష్, సురేష్, మల్లేష్, రాములు, రఘు, శ్రీను, సత్యరెడ్డి, వినాయక మండప నిర్వాహకులు, ఫౌండేషన్ సభ్యులు రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## బాధితురాలి కుటుంబానికి ఆర్థికసాయం

**రేవల్లి, సెప్టెంబర్ 03 (జనంసాక్షి) :** గోపాల్ పేట్ మండలంలోని మున్ననుర్ గ్రామనికి చెందిన పండుగ నాగమ్మ (65) గత కొన్ని రోజుల నుండి అనారోగ్య బాధపడుతూ మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మున్ననూరు గ్రామ అధ్యక్షులు దీరమల్లు యాదవ్ గోపాల్ పేట్ ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్య శీలా రెడ్డికి తెలుపగా ఎమ్మెల్యే గారు తక్షణమే మానవత దృక్పథంతో స్పందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి బాధితుల కుటుంబానికి 5000/- అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కమిటీ నాయకులు, జి రాములు, రామచందర్, బాలాఉది, ఎల్లయ్య, ఎం. చెన్నయ్య, గోపాల్ పేట్ మండల టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా టిఎల్ఎం మేళా



**మల్దకల్ సెప్టెంబర్ 3 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి ఎఫ్ఎల్, టిఎల్ఎం మేళాను ఎంఈఓ సురేష్, ప్రధానోపాధ్యాయులు వి నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి అందరూ ఉపాధ్యాయులు దాదాపు 150 ఎగ్జిబిట్స్‌లను ప్రదర్శించారు. టిఎల్ఎమ్ అనేది బోధనను సరళం చేయడానికి దోహద పడుతుందని మండల విద్యాధికారి సురేష్ తెలిపారు. ఉపాధ్యాయులు టిఎల్ఎంను ఉపయోగించి విద్యాబోధన కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐదు రకాల థీమ్స్ కు సంబంధించి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు టిఎల్ఎం ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసిల్దార్ ఝాన్సీరాణి, మండల అభివృద్ధి అధికారి ఆంజనేయరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ, హాజరై ప్రదర్శనలను వీక్షించడం జరిగినది. మండలంలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మంచి టి.ఎల్.ఎమ్ ప్రదర్శన చేశారని ప్రశంసించడం జరిగింది. మండల స్థాయి నుంచి ఐదు రకాల థీమ్స్ నందు ప్రథమ స్థానంలో నిలిచిన పది ప్రదర్శనలను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. జిల్లా స్థాయికి ఎంపిక కాబడిన వివిధ పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బి సరస్వతి, కే రేణుక,కిషోర్ కుమార్, గౌతమి,నాగరాజు,యశోద, నాగరాజు, బి జయలక్ష్మి, ఎం కవిత,ఎం ఈశ్వరి బాయి లను మండల విద్యాధికారి జి సురేష్ షీల్డ్ సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మహేష్, బీకే రమేష్, ఓబులేష్ ఉపాధ్యాయులు ఆంజనేయ గౌడ్,వెంకటయ్య, శాంతన్న, శంకర్,హరిప్రియ, సుందర్,సుంకన్న, మురళీధర్ రెడ్డి,రాఘవేందర్,బజారన్న, ఎమ్మార్సీ సిబ్బంది విజయ్ వెంకటేష్, సిఆర్పిలు పద్మ ,పరమన్న పాల్గొన్నారు.

## హరీష్ రావును విమర్శిస్తే ఊరుకోం

**- మాజీ మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్**

**తూప్రాన్ సెప్టెంబర్ 3 (జనం సాక్షి):** తెలంగాణ ప్రజల అభిమాన నాయకుడు మాజీ మంత్రి హరీష్ రావుపై కల్వకుంట్ల కవిత విమర్శించడాని తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే ఆమె భయంగా క్షమాపణ చెప్పాలని ఆమె చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని మాజీ మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్ తెలిపారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హరీష్ రావు ఎప్పుడు ప్రజానాయకుడు గానే ఉన్నాడని ఏనాడు కెసిఆర్ గానీ పార్టీ మాటను జవదాటని హరీష్ రావు అని ఏనాడు పార్టీకి వ్యతిరేకంగా పనిచేయలేదని అన్నారు. మైనార్టీ నాయకులు సత్తార్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీలో హరీష్ రావు చేసిన కృషిని ప్రజలు మరువరని, హరీష్ రావు పై విమర్శ చేసిన కవిత భీషరతుక క్షమాపణ చెప్పాలని లేనిచో ఆమెని అడ్డుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కుటుంబ సభ్యులకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే

**మల్దకల్ సెప్టెంబర్ 3 (జనంసాక్షి)**

గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం పరిధి లోని తాటికుంట గ్రామానికి చెందిన దుబ్బోనీబావి రాముడు, సంధ్య దంప తులు మంగళవారం సాయంత్రం తాటికుంట రిజర్వాయంకు చేపల వేట వెళ్లి గల్లంతయ్యారు. అయితే రాత్రి తిరిగి ఇంటికి రాకపోవడంతో బం ధువులు ఆందోళనకు గురయ్యారు. బుధవారం ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీనివాసులు రావుతో కలిసి రిజర్వాయర్ దగ్గరికి వెళ్లి పరిశీలించారు. ఎమ్మెల్యే, ఎస్పీ, డి.ఎస్.పి స్వయంగారిజర్వాయర్ లోకి బోటులో గాలింపు చేశారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ గ్రామంలో తీవ్ర విషాద సంఘటన జర గడం చాలా బాధాకరం అని తెలిపారు. గ్రామస్తులు వాళ్ల గురించి ఎటువంటి ఆచూకీ లభించకపోవడంతో వెంటనే అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందు





కున్న వెంటనే ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు. గజ ఈతగాలతో గాలింపు చేయించి తొందరగా రిజర్వాయర్లు గల్లంతయిన వారిని గుర్తించాలని వారి పోలీస్ అధికారులకు, అధికారులకు సూచించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం నుండి వారికి సహాయం సహాయం అందించే వారి కుటుంబ సభ్యులకు వారి పిల్లలకు ఆర్థికంగా ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకం అందించే విధంగా కృషి చేయడం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్, డీఎస్పీ మొగులయ్య,సిఐ టంగుటూరు శీను,మాజీ కౌన్సిలర్ మురళి, నాయకులు ప్రభాకర్ గౌడ్,అజయ్ చంద్రశేఖర్ రెడ్డి,తాసిల్దార్ ఝాన్సీరాణి,ఆర్ ఐ మధు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ కుట్రలు





రాత్రింబవళ్ళు వర్షంలో నిద్ర లేకుండా, తిండి తినకుండా.. యూరియా కేంద్రల వద్ద రైతులు కాపు కాస్తున్నారని వాపోయారు. అదికారులు, ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. సకాలంలో సరఫరా చేయలేకోవడమే కాకుండ యూరియలో ఇసుక కలుపుకొని చల్లాలి అని వ్యవసాయ మంత్రి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. సమయానికి పంటకు యూరియా అందించకపోవతే పంటలు యెట్లా పండుతున్నాయి అనేది కూడా మంత్రులకు అవగాహన లేదన్నారు. యూరియా వేయకుంటే పంట దిగుబడి సగానికి తగ్గిపోతుందని.. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. యూరియ కోరత వల్ల పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే రైతుల పరిస్థితి ఇంత దారుణంగా ఉందన్నారు. క్షేత్రస్థాయిలో మంత్రులు.. జిల్లా కలెక్టర్లు పర్యటిస్తే వాస్తవం ఏంటో తెలుస్తుందని, రైతులకు అవసరమైన ఎరువులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు నష్టపోతే ఈ జిల్లా నుంచి ఉద్యమం ప్రారంభమవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ రాజేశ్వర్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఆంజనేయులు, మాజీ ఎంపీపీ సుధా శ్రీ, పీఏసీఎస్ ఛైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్**



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 3 (జనం సాక్షి)**

భూ భారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఎర్రవల్లి మండలంలోని తహసీల్దార్ కార్యాల యాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూ భారతి రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియను పరిశీలిస్తూ అందుకు సంబంధించిన పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలన్నారు. భూ భారతి పోర్టల్‌లో డేటా ఎంట్రీ పనులను వేగంగా, ఖచ్చితంగా పూర్తి చేయాలన్నారు. దరఖాస్తులకు సంబంధించి భూ భారతి ఆన్‌లైన్ పోర్టల్‌లో నోటీసులు జారీ చేయాలన్నారు. భూ భారతి పోర్టల్ నియమ నిబంధనల మేరకు సక్సేషన్, పెండింగ్ మ్యుటేషన్, మిస్సింగ్ సర్వే, పీవోపీ, డీ.ఎస్. పెండింగ్ అన్ని దరఖాస్తులు పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సాదా బైనమా అప్లికేషన్లన్నీ ముందుగా సిద్ధం చేసి ఉంచాలని, ప్రభుత్వ ఆదేశాలు వచ్చిన వెంటనే వాటిని త్వరగా పూర్తి చేయవచ్చని అన్నారు. దరఖాస్తుని ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ బుక్, సాక్షుల ఆధార్ కార్డు లు సక్రమంగా పరిశీలించాలన్నారు. భూ భారతికి సంబంధించిన అన్ని రికార్డులు స్పష్టంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రతి రిజిస్ట్రేషన్‌లో బయో మెట్రిక్ సరిగా, తప్పులేకుండా చేయాలన్నారు. రెవెన్యూ కార్యాలయాల్లో రేషన్ కార్డుల వివరాలు, మీ సేవ ద్వారా సర్టిఫికేట్లు, ఆఫీస్ రికార్డులు, ఇతర అన్ని డాక్యుమెంట్లను సక్రమంగా, స్పష్టం గా, అప్-టు-డేట్‌గా ఉంచి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు సమయానికి, పారదర్శకంగా అందించేలా చూడాలని ఆదేశించారు. తహసీల్దార్ నరేష్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# లైసెన్స్ సర్వేయర్లకు సర్టిఫికెట్‌లు అందజేత

**జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి ఏ.ఐనేష్**




**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 03 (జనం సాక్షి)**
మొదటి విడత శిక్షణలో ఉత్తీర్ణులైన లైసెన్స్ సర్వేయర్లకు సర్టిఫికెట్ లు అందజేసినట్లు జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి ఏ.ఐనేష్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం నూతన రెవెన్యూ సంస్కరణలలో భాగంగా తీసుకువచ్చిన భూభారతి చట్టంలో సర్వేయర్లకు సంబంధించిన స్థానం కల్పించిందని జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి ఏ. ఐనేష్ అన్నారు. బుధవారం జిల్లా కార్యాలయంలో మొదటి విడత శిక్షణ కార్యక్రమంలో ఉత్తీర్ణులైన లైసెన్స్ సర్వేయర్లకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడారు..ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను లైసెన్సుడ్ సర్వేయర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సర్వేయర్లకు పెద్ద ఎత్తున అవకాశం ఇవ్వడం జరుగుతుందని మొదటి విడత ఉత్తీర్ణులైన సర్వేర్లు ఈ అవకాశాని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . భూములకు సంబంధించి క్రయవిక్రయాలు జరిగిన లేదా ఇతర ఎలాంటి లావాదేవీలు జరిగిన సంబంధిత భూములకు సంబంధించి సర్వే, సర్వే మ్యాప్ లను ఆధారంగా చేసుకుని ఇక మీదట భూభారతి చట్టంలో జరిగేలా ప్రభుత్వం నూతన చట్టం తీసుకువచ్చింది అన్నారు. దీంతో సర్వేయర్లకు, లైసెన్స్ సర్వేయర్లకు అనేక అవకాశాలు ఏర్పడతాయన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాలను లైసెన్సుడ్ సర్వేయర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తప్పులకు అవకాశం లేకుండా భూములకు సంబంధించిన కొలతలు మ్యాపులను రైతులకు అందించాలని సూచించారు. శిక్షణలో ఉత్తీర్ణులు కానీ సర్వేయర్లకు ఈనెల 13 ,14 తేదీలలో మళ్లీ పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి ఏ. ఐనేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్లు ఎం రాజు, శ్రీనివాస్, బిక్షపతి, రుహుల్ల, కార్యాలయ సూపరిండెంట్ ఇందిరా ట్రైనింగ్ సర్వేయర్లు పాల్గొన్నారు.



# రాంచంద్రారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చేయూత

**చిలప్ చేడ్,03సెప్టెంబర్ జనంసాక్షి :** మండలంలోని చండూరు హైస్కూల్లో పదో తరగతిలో ప్రథమ,ద్వితీయ ర్యాంకులతో ఉతిర్ణత సాధించిన 2023,24,సంవత్సరం 2024,25 సంవత్సరం విద్యార్థులకు చౌటకూరి రామచంద్రారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో చైతన్య రెడ్డి, జయరాం రెడ్డి బ్రదర్స్ నలుగురు విద్యార్థులకు నగదు పంపించేశారు, ప్రథమ విద్యార్థికి నగదు రూ.6000, ద్వితీయ విద్యార్థికి నగదు రూ.5000, రూపాయలు బహుమతిగా మొత్తం నలుగురు విద్యార్థులకు కలిపి రూ 24,000, రూపాయలను అందివ్వడం జరిగిందని అయన అన్నారు.

# ఊరికి చేయూత సొంత నిధులతో రోడ్డు మరమ్మతులు



యువ నాయకుడు ఎల్లయ్యగారి రాజేందర్ రెడ్డి

**చిలప్ చేడ్, 03 సెప్టెంబర్ జనంసాక్షి :**
మండలంలోని శీలంపల్లి గ్రామం నుండి మెయిన్ రోడ్డు వరకు గల బిటి రోడ్డుకు ఉన్న గుంతలను ఎల్లయ్యగారి రాజేందర్ రెడ్డి సహృదయంతో ప్రజల ఇబ్బందిని గమనించి వారి సొంత నిధుల సహకారంతో రూ.50వేల రూపాయలతో గ్రామంలోని మెయిన్ రోడ్డుపై ఉన్న గుంతలు పూడ్చడం జరిగిందని రాజేందర్ రెడ్డి తెలిపారు. అలాగే గ్రామంలోని హనుమాన్ ఆలయ సమీపంలో మందిరానికి సంబంధించి రూ.30వేల రూపాయలతో రేకుల షెడ్ ను నిర్మించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





# భూభారతిలో వచ్చిన అప్లికేషన్ పరిష్కారం

**చిన్న శంకరంపేట సెప్టెంబర్3 (జనం సాక్షి) :** మండలంలోని ఖాజాపూర్ గ్రామంలో భూ భారతిలో వచ్చిన సమస్యలు రెవెన్యూ సదస్సులో పెట్టుకున్న అర్జీలకు పరిష్కార దిశగా ఈరోజు ఖాజాపూర్ లో శంకరమ్మ కు చెందిన తొమ్మిది గంటల భూమి గత ఆరు సంవత్సరాల నుంచి వేరొకరి పైన పడడంతో రైతుబంధు రాక తనకున్న 9 గుంటల భూమి వేరొకరి పైన పడడంతో తను సతమత అవుతున్నా. తరుణంలో ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత భూభారతి లో ఈ సమస్య పరిష్కారమైంది. ఈ సమస్య పరిష్కారం చూపినందుకు ఆమె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గణపయ్యకు మాజీ ఎంపీటీసీ ప్రత్యేక పూజలు



**చిన్న శంకరం పేట సెప్టెంబర్ 3 (జనం సాక్షి)**
మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో మాజీ ఎంపీటీసీ కర్రోళ్ల అనురాధ నాగరాజు గ్రామంలోని వినాయకుని వద్ద పూజలో పాల్గొని పెద్ద ఎత్తున పూజ జరిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొని విజయవంతంగా పూజలు నిర్వహించారు.

# ఫోటో ట్రేడ్ ఎక్స్ పో పోస్టల్ ఆవిష్కరణ



**చిన్న శంకరం పేట సెప్టెంబర్ 3 (జనం సాక్షి)**
మండలకేంద్రంలోని ఫోటో వీడియో గ్రాఫర్ మండల అధ్యక్షుడు స్వామి ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై నారాయణ చేతుల మీదుగా ఫోటో ట్రేడ్ ఎక్స్ పో పోస్టల్ ఆవిష్కరించారు. అనంతరం మండల అధ్యక్షుడు స్వామి మాట్లాడుతూ ఈనెల 19 20 21 తేదీలలో హైదరాబాద్ లో రాష్ట్రస్థాయిలో ఎక్స్ ప్రో కెమెరా ఈవెంట్ కార్యక్రమం అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని ఈ మేరకు రాష్ట్రస్థాయి ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్లు వెళ్లి డిజిటల్ మీద పెంపొందించుకునేందుకు అవగాహన కల్పించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వెంకటేశం ఆంజనేయులు శేఖర్ నర్సింలు ప్రభు సాదుల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మంత్రి చొరవతో బస్సు పున ప్రారంభం

**మాగనూర్(జనం సాక్షి)**
మాగనూర్ వద్ద ఎన్ ఎచ్167 నుండి మందిపల్లి వరకు గత 20 రోజుల నుంచి భారీ వర్షాలతో రోడ్డు పై గుంతలు పడి రోడ్డు పాడవడంతో ఆ గ్రామాలకు బస్సు రాకపోకలు ఆగిపోయాయి. ఆ విషయం తెలుసుకున్న మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి. శ్రీహరి యుద్ద ప్రాతిపదికన రోడ్డును మరమ్మతులు చేయించారు. రోడ్డు బాగుకావడంతో మంత్రి డిఎంతో మాట్లాడి బుధవారం నుంచి బస్సును పునరుద్ధరించారు. ఈ సందర్భంగా మండల ప్రజలు మంత్రి శ్రీహరి కి కృతజ్ఞతలు తెలి పారు. కార్యక్రమంలో మాగ నూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్ మరియు ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులు పాల్గొన్నారు.




# కెసిఆర్‌ను ముట్టుకుంటే.. రాష్ట్రం అగ్నిగుండం

**- బీఆర్ఎస్‌ను అణగదొక్కేందుకు కాంగ్రెస్,బీజెపి ములాఖత్.. - ప్రధాన కూడలిలో బీఆర్ఎస్ నేతల రాస్తారోకో..**

**చిలప్ చేడ్,03సెప్టెంబర్ జనంసాక్షి :**
తెలంగాణను తెచ్చిన వ్యక్తిపై సిబిఐ విచారణ వేస్తారాని, కెసిఆర్‌ను ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండమైతది అని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ కుట్రలకు నిరసన నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు బుధవారం నర్సాపూర్-జోగిపేట ప్రధాన రహదారిపై చిలిపిచేడ్ ప్రధాన కూడలిలో రోడ్డుపై బైఠాయించిన బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. కాళేశ్వరంప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్రలు చేస్తుందని బీడువారిన భూములకు నీళ్లు ఇచ్చింది కాళేశ్వరం ప్రాజెక్టు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ రెడ్డి,ఉపాధ్యక్షుడు బెస్త లక్ష్మణ్,గోపాల్ రెడ్డి,జైరాం రెడ్డి,సయ్యద్



ఉస్సేన్,నర్సింహారెడ్డి,యాదగిరి,విట్టల్,శంకరయ్య, వెంకట్ రెడ్డి,రాకేష్, శంకర్,మల్లయ్య,వీరాస్వామి, భీమయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి చేయాలని వినతి

**మక్తల్, సెప్టెంబర్ 03 (జనంసాక్షి)**

మక్తల్ పట్టణంలోని వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి చేయాలని విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ నాయకులు మండల రెవెన్యూ అధికారికి, తాసిల్దార్‌కు, మునిసిపల్ కమిషనర్, వైద్య అధికారికి, సీఐ, ఎస్ఐకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వినాయక నిమజ్జనం సందర్భంగా క్రేన్ సౌకర్యం, పురవీధుల గుండా వెళ్లే రహదారులకు, ర్యాసార్ డస్ట్, విద్యుత్ నిరంతరంగా ఉండేటట్టు, మినీ ట్యాంక్ బండ్ దగ్గర లైటింగ్, తాగునీటి, సదుపాయాలను కల్పించాలని కోరారు. అలాగే అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, బజరంగ్ దళ్ జిల్లా సాహ సంయోజక్ భీమేష్, ప్రఖండ సంయోజక్ రాహుల్, శంకర్, పరశురాం, రమేష్, అంజి, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తాడ్ పాళ్లు, నిత్యావసర వస్తువుల పంపిణీ



**మక్తల్, సెప్టెంబర్ 03 (జనంసాక్షి)**

లయన్స్ క్లబ్ మక్తల్ భీమా ఆధ్వర్యంలో పూరి గుడిసెలు, మట్టిమిద్దెలలో నివసిస్తున్న వారికి ఇంటిపై కప్పుకునే విధంగా 36 మందికి తాడ్ పాళ్లను పంపిణీ చేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సత్య ఆంజనేయులు తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో తాడ్పాళ్లతో పాటు స్టీల్ గిన్నెలు, వంట సామాన్లు, దుప్పట్లు తదితర వస్తువులను అందజేశామని అన్నారు. వర్షాకాలంలో మట్టి మిద్దెలు కారుతూ ఇంట్లోకి నీరు ప్రవేశిస్తున్న వారికి ఇబ్బంది లేకుండా ఇంటిపైన కప్పుకునే విధంగా తాడుపాళ్లను అందించామన్నారు. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, రెడ్ క్రాస్ ప్యాట్రన్ మెంబర్, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, ప్యాట్రన్ మెంబర్ బి.కొండయ్య, ప్యాట్రన్ మెంబర్ వీరేశం, ప్యాట్రన్ మెంబర్ డాక్టర్ శ్రీరామ్, ప్యాట్రన్ మెంబర్ అనుగొండ శ్రీనివాస్, లయన్స్ క్లబ్ సెక్రటరీ అంజన్ ప్రసాద్, కోశాధికారి ఆడెం సత్యనారాయణ, జోన్ చైర్మన్ సూగురు జైపాల్ రెడ్డి, సీనియర్ సభ్యులు కోళ్ల వెంకటేష్, కర్ని స్వామి, సుకన్య శేఖర్, నాగరాజు, గవినోళ్ల జైపాల్ రెడ్డి, కాకులారం అశోక్,సాయి జ్యోతి వెంకటయ్య, కట్టా వెంకటేష్, శరణప్ప, మణికంఠ గౌడ్, భార్గవ్ రాణా, వాకిటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గాధిర్యాల్ గణపయ్యకు ప్రత్యేక పూజలు

**మహమ్మదాబాద్ /గండీడ్, సెప్టెంబర్ 3(జనంసాక్షి)**

గత ఎనిమిది రోజులుగా కొలువైన ఉన్న గణపయ్యకు బుధవారం మండలంలో ఆయా గ్రామాలలో గణేష్ మండపాల దగ్గర అన్నదానాలు ఉండ్రాల పైసాలతో నైవేద్యాలతో భక్తులు గణపతికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా యువకులు కలిసి కోలాటం దాండియా పాటలకు గ్రామస్తులు కలిసి ఆటలలో ఉత్సాహం చూపిస్తారు. - అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదనం మహమ్మదాబాద్ మండల పరిధిలో గాధిర్యాల్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులంతా కలిసి గణేష్ మండపం దగ్గర అన్నదనం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు యువకులు గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.



# విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఏఐఎస్ఎఫ్

### ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు మంద పవన్

### చేర్యాలలో ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ వారోత్సవాల ముగింపు సభ







**చేర్యాల సెప్టెంబర్ 03, (జనంసాక్షి) :** భారతదేశ విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క, విద్యార్థి లోకానికి దిక్సూచి, పోరాటాలే ఊపిరిగా, విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం విద్యార్థుల పక్షాన నిలబడుతున్న ఏకైక సంఘం అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) మాత్రమేనని ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మంద పవన్ అన్నారు. బుధవారం ఏఐఎస్ఎఫ్ 90వ వారోత్సవాల ముగింపు సభ సందర్భంగా చేర్యాల మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ మండల సమితి ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి పాత బస్టాండ్ నుంచి పీఎంఆర్ గార్డెన్ వరకు భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పిఎంఆర్ గార్డెన్ లో ఏఐఎస్ఎఫ్ శ్వేతారణ పథకాన్ని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ నాయకులు మంద పవన్ ఆవిష్కరించి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంద పవన్ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటాన్ని మొదలుకొని మలిదశ తెలంగాణ పోరాటంలో రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా ప్రత్యేక ఉద్యమాన్ని నడిపించిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని గుర్తు చేశారు. 90 సంవత్సరాల ఏఐఎస్ఎఫ్ చరిత్ర ఘనమైన చరిత్ర అని విద్యార్థులు ఏఐఎస్ఎఫ్ లో సభ్యత్వం తీసుకొని ఈ దేశంలో ఈ రాష్ట్రంలో ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా, విద్య, కార్మిక,కర్షక, మహిళా వ్యతిరేక విధానాల పైన పోరాటం చేయడానికి సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ ఉమ్మడి జిల్లా నాయకులు అందే అశోక్, ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేష్, జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్నకుమార్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ శిరీష, మాజీ జిల్లా నాయకులు ఈరి భూమయ్య, కత్తుల భాస్కర్ రెడ్డి, కానుగుల రమణాకర్, జిల్లా నాయకులు బానోతు నవీన్, ఎండి. యాసిన్, భరత్ చేర్యాల మండల నాయకులు ప్రశాంత్, అభినవ్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం తప్పని తిప్పలు



### స్పృహ తప్పి పడిపోయిన మహిళ రైతు

**ఉప్పునుంతల జనం సాక్షి :**

రైతు సోదరులకు సరిపడా యూరియా లేకపోవడంతో క్యూలైన్లో నిలబడి గంటలు రోజులు వేచి చూడాల్సి వస్తుందని ఉప్పునుంతల మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలకు చెందిన రైతులు మండిపడుతున్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం దగ్గరకు రైతులు భారీగా తరలివచ్చారు. గంటలు తరబడి లైన్ లో వేచి ఉండడం వలన ఒక మహిళ రైతు స్పృహ తప్పి కింద పడిపోయింది అప్రమత్తమైన ఇతర రైతులు ఆమెకు నీళ్లు ఇచ్చి విశ్రాంతి కల్పించారు. అనంతరం మహిళా సృహలోకి వచ్చింది యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందిపై పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు స్పందించి రైతులకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచాలని వివిధ గ్రామాలకు కేల్లి వచ్చినా రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**యూరియా కోసం నిరీక్షణ**

**మిడ్జిల్ సెప్టెంబర్ 3 (జనం సాక్షి)**

మండలంలోని ప్రాథమిక వ్యవసాయ కేంద్రంలో ఉదయం నుంచి యూరియా కోసం రైతులు నిరీక్షణ చేశారు. గత కొన్ని రోజులుగా మండలంలో యూరియ కొరత నెలకొన్న దృష్ట్యా రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులు వివిధ గ్రామాల నుంచి వచ్చి లైన్లో నిలబడిన కొంతమందకి మాత్రమే యూరియా సంచులు దొరుకుతున్నాయని, అది కూడా ఒక్కరికి రెండు సంచులతో సరిపెడుతున్నారని, అవి ఏమాత్రం సరిపోవటం లేదని ఆందోళన చెందుతున్నారు. వరి నాట్లు వేసి నెలలు గడుస్తున్న ఇంతవరకు యూరియా వెయ్యలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాకు ఈ యూరియా తిప్పలు ఎప్పుడు తప్పుతాయ అని రైతులు



అయోమయానికి గురవుతున్నారు.

**యూరియాకై రైతుల ధర్నా**

**తూప్రాన్ సెప్టెంబర్ 3 (జనం సాక్షి):**

అదిగో యూరియా వస్తుంది ఇదిగో యూరియా వస్తుందని అధికారులు యూరియా రాకపోవడంతో నిలబడి నిలబడి నిరసించిపోయిన రైతులు రాస్తారోకోకు ధర్నాకు దిగారు చెప్పిన అధికారులు సూర్య రాకపోవడంతో టోకెన్లు ఇవ్వకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ ధర్నాకు దిగారు ప్రభుత్వంపై తిట్ల వర్షం కురిపిస్తూ నిరసన వ్యక్తం చేశారు అధికారులు వెంటనే చర్యలు తీసుకొని యూరియా ఇవ్వాలంటూ నినాదాలు చేశారు అదిగో యూరియా వస్తుందంటూ చెప్పిన అధికారులు యూరియా రాకపోవడంతో మొహం చాటేశారు అధికారులు వెంటనే స్పందించియూరియా వచ్చేలా చేయాలని కోరుతున్నారు.



# ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉత్సవాలు

**గట్టు, సెప్టెంబర్ 3 (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్,జై నడిగడ్డ యువత సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ ఆంజనేయ గౌడ్ ఆదేశాలతోగట్టు మండలం మాచర్ల ఉన్నత పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలనుజై నడిగడ్డ యువత నిర్వహించిన సందర్భంగా అధికారులు,ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు, వక్తలు, విద్యాభిమన్లు, ముఖ్యఅతిథిగా హాజరైన మండల అభివృద్ధి అధికారి చెన్నయ్య, మండల విద్యాధికారి కే వెంకటేశ్వర్లు, వివిధ పాఠశాలల నుండి వచ్చిన ప్రధానోపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. వ్యాస రచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు వ్యాసరచన పోటీలకు హాజరైన ప్రతి విద్యార్థికి డిక్షనరీని బహుమతిగా జై నడిగడ్డ యువత జిల్లా కమిటీ సభ్యులు అందజేశారు.

మొదటివిజేతగాఇందువాసి జెడ్పిహెచ్ ఎస్ పాఠశాలకు చెందిన జి.సాహితీ, షీల్డ్ తో పాటు5016నగదు బహుమతిని జై నడిగడ్డ యువత జిల్లా అధ్యక్షుడు పల్లె రాజు అందజేశారు. జడ్పీహెచ్ఎస్ గట్టు పాఠశాలకు చెందిన అబ్రుత్ రెండో విజేతగా నిలవడంతో 3016 నగదుతో పాటు షిల్డ్‌ను నడిగడ్డయువత పూర్వపుకోఆర్డినేటర్ రామకృష్ణముదిరాజ్ అందించి విద్యార్థిని సత్కరించారు. మూడవ విజేతగా జడ్పీహెచ్ఎస్ మాచర్ల కు చెందిన జి.ఉమాకు1516నగదుతోపాటు షీల్డ్ నుజై నడిగడ్డ యువత మండల కన్వీనర్ రమేష్ అందించి శాలువాతో సన్మానించారు.






కార్యక్రమంలో ముందుగా సరస్వతీ మాతకు, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన మండల విద్యాధికారి కే. వెంకటేశ్వర్లు, ఎంపీడీవో చెన్నయ్య, జిహెచ్ఎంన ల్లారెడ్డి, ఎస్ఓ గోపిలత, ఎన్టిఎస్ఎఫ్ అధ్యక్షుడు పాల్వాయి లక్ష్మీ నారాయణ, ప్రధానోపాధ్యాయుడు కరెప్ప, జై నడిగడ్డ యువత జిల్లా కన్వీనర్ పల్లె రాజు, పూర్వపు అధ్యక్షుడు రామకృష్ణ ముదిరాజ్, జై నడిగడ్డ యువత సలహాదారులు డాక్టర్ మహేందర్, గవర్నమెంట్ కాలేజీ లెక్చరర్ రామాంజనేయులు గౌడ్, గట్టు మండల జే ఎన్ వై కన్వీనర్ రమేష్ గౌడ్, జి ఎన్ వై జిల్లా సలహాదారు నర్సింలు గౌడ్ గౌడ్, ఈరన్న గౌడ్, బీసీ శ్రీనివాసులు, మోహన్ గౌడ్. రఘు నర్సింలు ఉపాధ్యాయులు,ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జిల్లాలోని జై నడిగడ్డ యువత సభ్యులుగట్టు మండలంలోని అన్ని ఉన్నత పాఠశాల నుండి హాజరైన విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి చెన్నయ్య మాట్లాడుతూ పతి విద్యార్థి సర్వేపల్లిని ఆదర్శంగా తీసుకోవాలని, సాధారణ కుటుంబం నుండి వచ్చి ఉపాధ్యాయుడిగా ఉంటూ రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన సర్వేపల్లి ని ఆదర్శంగా తీసుకోవాలని ఈసందర్భంగా ఆయన విద్యార్థులకు సూచించారు. సర్వేపల్లి జయంతి సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక తీసిన జై నడిగడ్డ యువతను ఈ సందర్భంగా అభినందించారు.మండల విద్యాధికారి కే వెంకటేశ్వర్లు మాట్లాడుతూజై నడిగడ్డ యువత జిల్లా కమిటీ వారు మాచర్ల ఉన్నత పాఠశాలలో ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందించదగ్గ విషయమని అని, విద్యార్థులు ఆదర్శ భావాలు కలిగిన నాయకులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని తెలిపారు.


ఉపాధ్యాయుడుగా ఉంటూ రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.గట్టు కస్తూర్బా పాఠశాల ఎస్ఓ గుంటి గోపీలత విద్యార్థుల ఉద్దేశించి వేదికపై పాడిన పాట విద్యార్థులను ఎంతోగానో ఆకట్టుకున్నది.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి జై నడిగడ్డ యువత జిల్లా కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా కలెక్టర్‌ని కలిసిన జిల్లా నూతన రెడ్ క్రాస్ పాలక మండలి సభ్యులు

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 3 (జనం సాక్షి)**



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జోగులాంబ గద్వాల జిల్లా పాలకమండలికి ఎన్నికైన నూతన కార్యనిర్వాహక సభ్యులు బుధవారము కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు అయిన బి.ఎమ్. సంతోష్ ని మర్యాదపూర్వకంగా కలిసి బోకే, శాలువతో సత్కరించారు. మూడు సంవత్సరాల పదవీ కాలానికి ఎన్నికైన ఈ కార్యనిర్వహక సభ్యులు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనుటకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.అంతేకాదు చాలా సంవత్సరాలుగా కోరుతున్న రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయం, రక్తనిధి కేంద్రం, ఈ మధ్యనే మంజూరు కాబడిన వయోవృద్ధుల డే కేర్ సెంటర్ స్థల విషయంలో కలెక్టర్ తో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ నూతన పాలక మండలి వారిని గౌరవిస్తూ మీరు చేసే అన్ని కార్యక్రమాలకు నా సంపూర్ణ సహకారం ఉంటుందని రెడ్ క్రాస్ స్థల కేటాయింపు, డే కేర్ సెంటర్ భవన సదుపాయాల విషయంలో తన సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు. ఇదే సందర్భంలో జిల్లా అడిషనల్ కలెక్టర్, జిల్లా రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు లక్ష్మీ నారాయణని కలిసి ఆయనను కూడా సత్కరించి రెడ్ క్రాస్ సొసైటీ భవిష్యత్తు కార్యచరణను వివరించి వారి సహాయ సహకారాల గురించి చర్చించారు. గౌరవ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ గౌరవ అధ్యక్ష, ఉపాధ్యక్షుల సహాయ సహకారాలతో నూతనంగా ఎన్నికైన పాలకమండలి చురుకుగా తమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తుందని ఆశిద్దాం వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ సంఘాల అయ్యప్ప రెడ్డి, సొసైటీ ఉపాధ్యక్షులు తాహిర్, కోశాధికారి ధనలక్ష్మి, కార్యనిర్వాహక సభ్యులు జి. రమేష్, అప్సర్ భాష,గంగాధర్ గౌడ్,చాగాపురం లక్ష్మీనారాయణ గౌడ్,అక్బర్ బాషా, నల్లారెడ్డి, బండారి పాల్ సుధాకర్, బస్సు మోహన్ రావు పాల్గొన్నారు.



# గణనాదుడి పూజలో అన్నదానం

**మల్దకల్ సెప్టెంబర్ 3 (జనంసాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని నాగర్ దొడ్డిగ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం ఆవరణలో బుధవారంశివాజీ యూత్ ఏర్పాటు చేసిన గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఎనిమిదవ రోజు అన్నదాన కార్యక్రమాన్ని మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ఆర్.విక్రమ్ సింహారెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలోశివాజీ యూత్ సభ్యులు,నాగర్ దొడ్డి తిరుమల్,బీమేశ్, సతీష్,ముకేష్,శరత్,అశోక్, గ్రామ పెద్దలు,పూజారి తిమ్మప్ప,కృష్ణ,రామంజ, బుడ్డన,లక్ష్మన్నా, వెంకట్రములు గ్రామస్తులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య వినాయక విగ్రహం వద్ద ప్రతిరోజు అన్నదానం



**తూప్రాన్ సెప్టెంబర్ 3 (జనం సాక్షి):**

వినాయక నవరాత్రి ఉత్సవాలు తూప్రాన్ లో ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విగ్రహాల వద్ద వేద పండితులు పూజలు చేస్తున్నారు తూప్రాన్ ఆర్యవైశ్య సంఘం వినాయకుని వద్ద ప్రతిరోజు పూజలతో పాటు సాయంత్రం ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మహిళలు వినాయకునికి ప్రత్యేక పాటలతో ఆర్యవైశ్య మహిళా సంఘం వారు పూజిస్తున్నారు. అన్నదాన కార్యక్రమానికి పట్టణ ప్రజలతో పాటు ఇతర ప్రాంతాల నుండి ప్రజలు వస్తున్నారు మంగళవారం రోజు సూర్యచంద్ర ఫ్రెండ్స్ వినాయకుని వద్ద అన్నదానం పెద్ద ఎత్తున నిర్వహించారు. సంతకు వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు అన్నదాన స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎఫ్ డి సి చైర్మన్ ప్రతాపరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# జిల్లాలో కేమిస్ట్, డ్రగ్గిస్ట అవగహన సదస్సులు

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

జిల్లా లో కేమిస్ట్, డ్రగ్గిస్ట్ అవగహన సదస్సులు నిర్వహించి సమాజంలో ప్రజలకు వారదిల ఉండాలని కేమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాయి కొండ శ్రీనివాస్ అన్నారు. బుధవారం సాయి హనుమాన్ మిని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అవగాహన సదస్సు, నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకర కార్యక్రమానికి ఆయన హాజరై నూతనంగా ఎంపికైన జిల్లా అధ్యక్షులు గందె ఉమాకాంత్ కార్యదర్శి కొండ విజయకుమార్ కోశాధికారి దయానంద్‌ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతు కేమిస్ట్ డ్రగ్గిస్టలు గ్రామం పట్టణం బేధం లేకుండా 24గంటలు అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రజల ప్రాణాలను కాపాడటం మన వృత్తి గౌరవం అని ప్రస్తుత ఆన్ లైన్ ఫార్మాసి వల్ల చిన్న చిన్న మెడికల్ షాప్ లకు జరుగుతున్న ఇబ్బందులతోపాటు అన్ని సమస్యలపై ప్రభుత్వంతో చర్చించి న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు అసిస్టెంట్ డైరెక్టర్ బి, దినేష్ కుమార్ డిసిఎ ఎస్ వినయ్ కుమార్ డ్రగ్గ్ ఇన్స్ పెక్టర్ మాట్లాడుతూ సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ కోశాధికారి టి రాజు జిల్లా గౌరవధ్యక్షులు జి, సత్యం పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ రఘుపతి రెడ్డి కోశాధికారి జనార్ధన్ రావు జి,శశిధర్ ఖాజా మైనొద్దీన్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## పాత వస్తువుల వేలంపాట : జిల్లా ఎస్పీ



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 3 (జనం సాక్షి)**

జిల్లా పోలీస్ సాయుధదళ కార్యాలయం 2వ రైల్వే గేట్ దగ్గర పాత వస్తువుల వేలంపాట గురువారము నాలుగవ తారీఖున ఉదయం 10:00 గంటలకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు తెలిపారు. పోలీస్ మోటార్ ట్రాన్స్పోర్ట్ సెక్షన్ కి సంబంధించి పాత వస్తువులు అయిన టైర్స్, ట్యూబ్స్, బ్యాటరీస్, ఇతర స్పేర్ పోర్ట్స్ బహిరంగ వేలంపాటలో అమ్మకానికి పెట్టడం జరిగిందని, ఆసక్తి గల బిడ్డర్స్‌పాత సాయుధ దళ పోలీస్ కార్యాలయం లో నేడు ఉదయం 10:00 గంటలకు వేలం పాటలో పాల్గొన గలరని జిల్లా ఎస్పీ తెలిపారు. వివరాలకు 8712670281, 9010962342 నెంబర్ లను సంప్రదించగలరనీ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.

## తాటికుంట రిజర్వాయర్ వద్ద సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ



**మల్దకల్ సెప్టెంబర్ 3 (జనంసాక్షి)**

మండలంలోని తాటికుంట గ్రామ శివారులో రిజర్వాయర్లో దురదృష్టవశాత్తు గల్లంతైన భార్య భర్తలు బోయరాముడు,సంధ్య సంఘటనకు సంబంధించి జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు, గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రిజర్వాయర్ వద్ద సంఘటన స్థలాన్ని బుధవారం పరిశీలించారు.తాటికుంట గ్రామానికి చెందిన భార్య భర్తలు మంగళవారం,సాయంత్రం చేపల వేటకు అని రిజర్వాయర్లోకి వెళ్లి రాత్రి అయిన తిరిగి ఇంటికి,పొలం దగ్గరకు రాకపోవడం వాళ్ళు ప్రమాదానికి గురి అయియుండవచ్చని గ్రామస్తులు ఇచ్చిన సమాచారంతో ప్రభుత్వం యంత్రాగం వారిని గుర్తించేందుకు పోలీస్, ఫైర్ ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలతో రిజర్వాయర్‌లో గాలింపు చేపట్టింది. ఇట్టి సంఘటనకు సంబంధించి జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యే రిజర్వాయర్ ను సందర్శించి సంఘటన స్థలాన్ని పరిశీలించగా పోలీస్, ఫైర్ సిబ్బంది,ఎస్.డి.ఆర్.ఎఫ్ సిబ్బంది ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను,లాస్ట్ ఫోన్ సిగ్నల్ అందిన వివరాలు వారికి వివరించడం జరిగింది. రిజర్వాయర్ లో గల్లంతు అయిన సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ,ఎమ్మెల్యే స్వయంగా బోటులో ప్రయాణించి పరిశీలించారు. అనంతరం గల్లంతు అయిన దంపతుల పిల్లలను జిల్లా ఎస్పీ,ఎమ్మెల్యే పరామర్శించి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలియజేశారు.వీరి వెంట డి.ఎస్.పి. వై.మొగిలయ్య, గద్వాల్ సిఐ శ్రీను, ఎస్.డి.ఆర్.ఎఫ్. ఆర్.ఐ. ఎమ్మార్వో జాన్సీ,గట్టు ఎస్సై కే.టీ. మల్లేష్,పోలీస్ సిబ్బంది, ఫైర్ సిబ్బంది, ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలు,పాల్గొన్నారు.

## గణనాథుడికి ప్రత్యేక పూజలు

**- మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం**

**సదాశివపేట సెప్టెంబర్ 3 (జనం సాక్షి)**

పట్టణంలో రాణా ప్రతాప్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడికి బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు సర్వోత్తమ్ శర్మ ఆధ్వర్యంలో రాణా ప్రతాప్ యూత్ అధ్యక్షుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం దంపతులు గణపతి హోమం, పూర్ణాహుతి అనంతరం స్వామివారికి మంగళ హారతితో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లోడి జయమ్మ దంపతులు, రాణా ప్రతాప్ యూత్ అసోసియేషన్ సభ్యులు పిల్లోడి రాము, పిల్లోడి లక్ష్మణ్, రాజు,శివ, శ్రీకాంత్, మహాలింగం, కిరణ్, గాండ్ల మల్లన్న, సిద్ధూ, చీల విష్ణు, బొంతపల్లి శ్రీనివాస్, వెంకట్, గంట రవి, రాము,నరేష్, సతీష్, మహిళలు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్**



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 3 (జనం సాక్షి)**

ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఇటిక్యాల మండలం కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన లబ్ధిదారులు చేపట్టిన ఇండ్ల నిర్మాణాలను తనిఖీ చేశారు. ఇంటి నిర్మాణం, పనులలో నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెరగాలని, మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండ్ అయ్యే విధంగా అధి కారులు పర్యవేక్షించాలని అన్నారు. నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని, నిబంధనలకు అనుగుణంగా ఇండ్ల నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహా లు, సూచనలు అందించాలని అధికారును కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారులు సత్వరమే ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, ఇసుక తీసుకెళ్ళేందుకు కూలీ, రవాణా చార్జీలు మాత్రమే లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, అధికారులను ఆదేశించారు. ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఇంటి నిర్మాణానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని, వివిధ దశలను అనుసరిస్తూ వెంట వెంటనే డబ్బులను ఖాతాలో జమ చేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వీర భద్రప్ప, ఎంపీడీఓ సయ్యద్ ఖాన్, పంచాయితీ కార్యదర్శి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై విష ప్రచారం మానుకోవాలి



**కృష్ణ, సెప్టెంబర్ 3 (జనం సాక్షి):**

కాళేశ్వరం ప్రాజెక్టుపై అబద్ధపు ఆరోపణలు చేసి కేసీఆర్‌ను బద్నామ్ చేయడం సరికాదని కృష్ణ మండలం గ్రామ మాజీ సర్పంచ్ చేయ దం ఒక ప్రకటనలో తెలిపారు. కోటి ఎకరాలకు నీళ్లు అందించాలని లక్ష్యంతో బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా నిర్మయం చేయడం జరిగిందన్నారు. ప్రాజెక్ట్‌పై తప్పుడు రిపోర్టు తయారు చేసి విష ప్రచారం చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం ఇటువంటి ఆరు గ్యారెంటీలలో అమలు కావడం లేదని స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బీఆర్ ఎస్ పార్టీ సత్తా చాటు తుంద ని అన్నారు. రైతులకు సరైన టైంలో యూరియా సరఫరా చేయకపో వడంతో సిగ్గు చేటుని విమర్శించారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు వి సంతోష్, గోనపాటి వెంకటేశా, సి సురేష్ వై ఆంజనేయులు, తిక్క వెంకటేశా, మహేష్ వెంకటేశ్వరా తాయప్ప, కనకప్ప, అశోక జి మహేశ, ఈ శివప్ప శంకరప్ప పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మర్రిపై ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ఆగ్రహం



**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):**

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిపై ఎమ్మెల్సీ కూచకుల్ల దామోదర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన మర్రి జనార్దన్ రెడ్డి తగదని దామోదర్ రెడ్డి స్పష్టం చేశారు. గెలిచిన రాజేష్ రెడ్డిని "పప్పు" అనడాన్ని తప్పుపట్టిన ఆయన, ఓడిపోయిన నీవే ఎంత పప్పువో ప్రజలు తెలుసుకుంటారు అని మండిపడ్డారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన మర్రి జనార్దన్ రెడ్డి సంస్కారం లేని వ్యాఖ్యలు చేయడం తగదని విమర్శించారు. ఒకసారి తెలంగాణ వాదం ఆధారంగా, రెండోసారి తాను అండగా నిలిచిన కారణంగానే గెలిచారని, మూడోసారి ప్రజలు పాఠం చెప్పి ఇంట్లో కూర్చోబెట్టారని గుర్తు చేశారు. దామోదర్ రెడ్డి మర్రి రాజకీయ జీవితం పై వరుస ఆరోపణలు గుప్పించారు. పూటకో పార్టీ మార్చడం, అండగా నిలిచిన నాయకులను ముంచేయడం, భూ ఆక్రమణలు, ప్రభుత్వ ఆస్తుల దందాలు, అనుమతులు లేకుండా పనులు చేపట్టడం ఆయన అలవాటు అని విమర్శించారు. కొల్లాపూర్, తెలకపల్లి, కొండకల్ ప్రాంతాల్లో భూ దందాలు జరిపిన చరిత్ర మర్రిదేనని అన్నారు. ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి లేదా దామోదర్ రెడ్డిపై మరలా అనుచిత వ్యాఖ్యలు చేస్తే కార్యకర్తల ఆగ్రహానికి గురికాక తప్పదని మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు హబీబ్ ఉర్ రెహమాన్ హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ కోటయ్య, వనపట్ల సుబ్బారెడ్డి, మాజీ కౌన్సిలర్లు కావాలి శ్రీనివాసులు, మహమ్మద్ నిజాం, తీగల సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధేశ్వర ఆలయంలో పూజలు



**ఝరాసంగం,సెప్టెంబర్3 (జనం సాక్షి):**

మండల పరిధిలోని ఈదులపల్లి గ్రామ శివారులోని జగద్గురు రేవణ సిద్దేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణమాసం 41 రోజుల మండలి ముగింపు పూజను బుధవారం ఆలయ నిర్వాహకులు నిర్వహించారు. ముగింపు పూజల్లో ఈదులపల్లి గ్రామ భక్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు పూజలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని స్వామి వారికి రుద్రాభిషేకం,బిల్వపత్రి వంటి ప్రత్యేక పూజలను నిర్వహించారు.అనంతరం ఆలయ పీఠాధిపతి శివ లీలమ్మ ,ఆలయ అర్చకులు రేవన సిద్దయ్య స్వామి, బీరప్ప పటేల్, అశోక్ సౌకారి,లింగం గౌడ్,ప్రభు స్వామి, జగన్, సంగయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.ఆలయ ఆవరణలో భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు.

## ఈపాస్ ద్వారా ఎరువులను విక్రయించాలి : ఏడి

**ఝరాసంగం, సెప్టెంబర్3 (జనం సాక్షి):** మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాల్లో ఎరువులను విక్రయిస్తున్న దుకాణాలను జహీరాబాద్ వ్యవసాయ సహాయ సంచాలకులు బిక్షపతి దుకాణాలను తనిఖీ చేశారు. మండల కేంద్రానికి ఇప్పటివరకు 1150 టన్నుల యూరియా వచ్చిందని ప్రస్తుతం 45 పన్నుల యూరియా పట్లజరులో అందుబాటులో ఉందని అన్నారు. ప్రతి డీలర్ ఎరువులను ఈపాస్ మిషన్ ద్వారా రైతు ఆధార్ ఆధారిత అమ్మకాలు నిర్వహించాలని ఆదేశించారు. డీలర్లు నిబంధనలను అతిక్రమించినచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



# పాఠశాల సమస్యలపై సమీక్ష సమావేశం

## మండల విద్యాధికారి చంద్రశేఖర్

**ఉప్పునుంతల, జనం సాక్షి :**
మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలకు చెందిన ప్రాథమిక పాఠశాలల ప్రధానోపా ధ్యాయుల మండల స్థాయి సమావేశం బుధవారం మధ్యాహ్నాం ఎమ్మార్సీ భవనంలో జరిగింది. ఈ సమావేశాన్ని మండల విద్యా అధికారి చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల వారీగా అనేక అంశాలపై సమీక్ష చేపట్టాము. ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ ఎఫ్ఎల్ఎన్, ఎక్సెల్ ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్, యున్నతి ఎల్ఎంపి కార్య క్రమం 6వ-9వ తరగతులపై సూచనలు ఇచ్చా రు. ఆపర్ జనరేషన్ స్టేటస్ అంశాలపై చర్చిం చారు. అలాగే కొత్త ప్రాథమిక పాఠశాలల ప్రారం భం, ప్రీ-ప్రైమరీ విభాగాలు, ఈ సంవత్సరం ప్రారంభం కాని సున్నా ప్రవేశాల పాఠశాలలు, ఆధార్ వెరిఫికేషన్, యుడిసి అప్డేషన్‌పై కూడా సూచనలు చేశారు. ఈ


కార్యక్రమంలో వారితోపాటు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలను నియంత్రించడంలో, సీసీ కెమెరాల పాత్ర కీలకం





## - జిల్లా ఎస్పీరావుల గిరిధర్

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 3 జనంసాక్షి**
నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు .బుధవారం పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి, తిప్పాయిపల్లి, గ్రామాలలో గ్రామస్తులు, గ్రామ రైతుకమిటీ, మహిళ సంఘాల సహకారంతో ప్రధాన చౌరస్తాల్లో ఏర్పాటు చేసిన 18 అధునాతన సీసీ కెమెరాలను పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి(12) మరియు తిప్పాయపల్లి (06) గ్రామాలలో గ్రామ పంచాయితీ ప్రభుత్వ భవనాలలో సీసీ కెమెరాలను వనపర్తి ఎస్పీ, రావుల గిరిధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అని, సీసీ కెమెరాలు 24 గంటల నిరంతరం పనిచేస్తాయని తెలిపారు. జిల్లాలో నేరాల అదుపు చేయడానికి పోలీసులతోపాటు ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను, గ్రామ రైతు కమిటీ మహిళా సంఘాలను భాగస్వామ్యం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ అందుబాటులో ఉన్నందున ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అందుకు గ్రామస్తులు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పోలీసుల సహకారంతో అయ్యవారిపల్లి ,తిప్పాయపల్లి గ్రామాలలోనే కాకుండా ఈ పెబ్బేరు మండలంలో మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరముంటుందని తెలిపారు. జిల్లాలో నేరాలు నిర్మూలించడానికి, ఎలాంటి అల్లర్లు జరిగిన సీసీ కెమెరాల ద్వారా గుర్తించి నిందితులను అరెస్టు చేయడం జరుగుతుందని అయ్యవారిపల్లి, తిప్పాయిపల్లి, గ్రామాల నుండి కాకుండా వనపర్తి కమాండ్ కంట్రోల్ నుండి వీక్షించడం జరుగుతుంది అని తెలిపారు. తిప్పాయిపల్లి గ్రామం హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని సందర్శించారు ఆనందోత్సవాల మధ్య వినాయక నిమజ్జనం కార్యక్రమం నిర్వహించుకోవాలని యూత్ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట సీఐ, రాంబాబు, పెబ్బేరు ఎస్సై, యుగంధర్ రెడ్డి,





మాజీ సింగల్ విండో చైర్మన్, శ్రీనివాస్ రెడ్డి, తిప్పాయిపల్లి మాజి సర్పంచ్, రమాదేవి మహేశ్వరెడ్డి, రిటైర్డ్ ఎంఈఓ, చెన్నయ్య, అయ్యవారిపల్లి మాజీ సర్పంచ్, ప్రభాకర్ గౌడ్, అయ్యవారిపల్లి గ్రామ పోలీసు అధికారి, వెంకటేశ్వర్ రెడ్డి, తిప్పాయిపల్లి గ్రామ పోలీసు అధికారి, ఆంజనేయులు, గ్రామస్తులు, యువ కులు, ప్రజా ప్రతినిధులు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు- రంగారెడ్డి పథకాన్ని అడ్డుకున్న కాంగ్రెస్

**వ్యక్తిగత ప్రతిష్ట కోసమే కొడంగల్ ఎత్తిపోతల**

**పాలమూరులో యూరియాకు దిక్కు లేదు**

**వనపర్తి,సెప్టెంబర్03 (జనంసాక్షి):**
ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని నిలుపుదల చేయడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కోర్టుల్లో కేసులు వేయించారని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దుయ్యబట్టారు. బుధవారం సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ పర్యటనలో చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నిరంజన్ రెడ్డి ప్రకటన చేశారు.

90 శాతం పనులు పూర్తయిన పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రెండేళ్లుగా పెండింగులో పెట్టిన రేవంత్ రెడ్డి తాను నల్లమల బిడ్డనని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. పీఎల్ఆర్ లో కొడంగల్ ప్రాంతం అంతర్భాగమని గుర్తు చేశారు. కేవలం వ్యక్తిగత ప్రతిష్ట, ప్రయోజనాల కోసమే కొడంగల్ ఎత్తిపోతలను చేపట్టారని అన్నారు. కొడంగల్ ఎత్తిపోతలను ఎన్జీటీలో బీఆర్ఎస్ నాయకులు కేసులు వేశారని రేవంత్ ఆరోపించడం హాస్యాస్పదమని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే పాలమూరు రంగా రెడ్డి ఎత్తిపోతల పథకం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.



# వినాయక నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు

**- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు**



**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 3 (జనం సాక్షి):** జిల్లాలో వినాయక నిమజ్జన కార్యక్రమాలు శాంతియుతంగా, భద్రతగా నిర్వహించేం దుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు వెల్లడించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు వినాయక నిమజ్జనానికి సంబంధించి నిర్వాహ కులకు, ప్రజలకు పలు సూచనలు చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి విభాగం అప్రమత్తంగా పని చేయాలని ఆయన ఆదేశించారు. పోలీసులు సూచించిన ప్రదేశాలలోనే విగ్రహ నిమజ్జనం చేయాలని, అధికారులు సూచించని ప్రదేశాలకు వెళ్లరాదని స్పష్టం చేశారు. నీటి లోతు తెలియని ప్రాంతాల్లోకి వెళ్లడం ప్రమాదకరమని హెచ్చరించారు. చిన్నారులను నీటి దగ్గర ఒంటరిగా వదిలేయకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పోలీసులు చేస్తున్న బందోబస్తుకు ప్రజలు సహకరిస్తే వినాయక నిమజ్జనాలు విజయవంతంగా, సురక్షితంగా పూర్తవుతాయని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

# శ్రీ విఘ్నేశ్వరుని సన్నిధిలో ఘనంగా దీపాలంకరణ

**- వికాస్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నవరాత్రు ఉత్సవాలు**



**సిద్దిపేట సెప్టెంబర్ 3(జనం సాక్షి)**
సిద్దిపేట పట్టణంలోని ఆధ్వర్యంలో వికాస్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ సిద్ధి వినాయక నవరాత్రుల్లో భాగంగా మంగళవారం రాత్రి భక్తిశ్రద్ధలతో మహిళలందరు శివలింగం రూపంలో దీపాలంకరణ చేసి పూజ కార్యక్రమంలు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో వికాస్ హౌసింగ్ సొసైటీ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతిరోజు గణేష్ ని ప్రతిరోజు ఒక ప్రత్యేక పూజా కార్యక్రమలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ కమిటీసభ్యులు,భక్తులు,మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వరద నష్టం అంచనాలు యుద్ధ ప్రాతిపదికన జరగాలి అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు

**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 3 (జనం సాక్షి ):**స్టేట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ నిబంధనలు ప్రకారం వరద నష్టం అంచనాలు యుద్ధ ప్రాతి పదికన జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ చాంబర్లో ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, ఎడ్యుకేషన్, హెల్త్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా వరద నష్టం అంచనాలపై తగు సూచనలు సలహాలు అందించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్టేట్ డిజాస్టర్ మేనే జ్మెంట్ నిబంధన అనుసరించి వరద నష్టం అంచ నాలు ఉండాలని, రోడ్లు కల్వర్టులు కాజ్వే లు, ఇరిగేషన్ ట్యాంకులు, స్కూల్స్, ఆసుపత్రులు వరద నష్టం అంచనాలు తాత్కాలికంగా చేపడు తున్న పనులు, శాశ్వతంగా చేపట్టే పనులు అంచనాలు వేరువేరుగా ఉండాలని, త్వరితగతిన వరద నష్ట అంచనాలు పూర్తి చేయాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, డిఎంహెచ్ఓ శ్రీరామ్, పంచాయతీరాజ్ ఈ.ఈ నరసింహులు, ఆర్ అండ్ బి ఈ.ఈ సర్దార్ సింగ్,ఇరిగేషన్, సంబంధిత డి.ఈ లు ఏ.ఈలు పాల్గొన్నారు.






## స్వాతికి బ్యూటిషియన్‌లో మహానంది అవార్డు

ఝరాసంగం,సెప్టెంబర్3(జనం సాక్షి): మండల కేంద్రమైన ఝరాసంగం గ్రామానికి చెందిన గడ్డం స్వాతికి బ్యూటిషియన్‌లో మహానంది అవార్డు దక్కింది. బుధవారం ఇండియన్ బ్యూటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్యూటిషియన్‌లో అవార్డును అందజేశారు. అవార్డును అందుకోవడం పట్ల గ్రామస్తులు బంధువులు,హర్షం వ్యక్తం చేశారు.

## రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి

### - ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



సంగారెడ్డి టౌన్ సెప్టెంబర్ 3 (జనం సాక్షి) రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. బుధవారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి సదాశివపేట ఏవో రమేష్‌తో ఫోన్‌లో మాట్లాడి యూరియా కొరతపై ఆరా తీశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా చేయాలని సూచించారు. యూరియా స్టాక్ అందుబాటులో ఉంచాలని రైతులను యూరియా కోసం ఇబ్బంది పెట్టకూడదని పేర్కొన్నారు. స్టాక్ ఎంత ఉంది అని అడిగి తెలుసుకున్నారు. యూరియా కోసం రైతులను క్యూ లైన్‌లో, చెప్పులు ఉంచకుండా యూరియా సరఫరా చేయాలని కోరారు. కార్యక్రమంలో పిఏసి ఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో యువతి మృతి

కౌడిపల్లి సెప్టెంబర్ 3, (జనంసాక్షి) తల్లిదండ్రులు సంసారం విషయంలో తరచూ గొడవలు పడుతుండడంతో మనస్తాపానికి గురై జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకొని యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం మహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన బండల మైసయ్య, అతని భార్య సమంత, తరచూ గొడవలు పడుతున్నారని ఈ క్రమంలో ఈ నెల 2వ తారీకు మంగళవారం రోజు సాయంత్రం ఇంటి బయట తల్లిదండ్రులు గొడవ పడుతుండగా వారి కూతురు బండల అక్షిత, (21) తల్లిదండ్రుల వద్దకు వెళ్లి మీరు ఎందుకు గొడవ పడుతున్నారని అడిగి ఇంట్లోకి వెళ్లి తన చున్నీతో ఇంట్లో ఉన్న దూలానికి ఉరి వేసుకుంది. కొద్దిసేపటికి తల్లిదండ్రులు ఇంట్లోకి వచ్చి చూసేసరికి కూతురు అక్షిత ఉరివేసుకొని ఉంది. కొన ఊపిరితో ఉన్న అక్షితను వారు కిందికి దింపారు. కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న అక్షిత కొద్దిసేపటి తర్వాత అక్షిత ఇంట్లోనే మరణించింది. మృతురాలి తండ్రి మైసయ్య బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం అక్షిత అమృతదేహాన్ని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు.



# స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే

### - వాసవి మా ఇల్లు సేవలు అభినందనీయం - టిజిఐఐసి చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి



సంగారెడ్డి టౌన్ సెప్టెంబర్ 3 (జనం సాక్షి) సావిత్రిబాయి పూలే ఓ స్ఫూర్తి ప్రదాత అని టిజిఐఐసి చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు .బుధవారం సంగారెడ్డి బాలికల జూనియర్ కళాశాలలో వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవ సంస్థ చైర్మన్‌తో పాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథులుగా టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, అడిషనల్ కలెక్టర్ మాధురి, హాజరయ్యారు ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ తాను ఇదే కళాశాలలో మొదటి బ్యాచ్ విద్యార్థినిగా విద్యను అభ్యసించానని అదే కళాశాలకు ముఖ్యఅతిథిగా హాజర వ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. అందు లోనూ దేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయు రాలు మనందరికీ స్ఫూర్తి ప్రదాత అయినా సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. స్ఫూర్తి ప్రదాత విగ్రహాన్ని వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా ఏర్పాటు చేయాలని ఆలోచించి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన సంస్థ చైర్మన్ తోపాజి అనంత కిషన్ ను ఈ సందర్భం గా ఆమె ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ మాధురి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో నడవాలని విద్యార్థినిలకు సూచించారు. అనంతరం మా ఇల్లు స్వచ్ఛంద సంస్థ చైర్మన్ తోపాజి ఆనంద్ కిషన్ మాట్లాడుతూ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విగ్రహం ఏర్పాటు చేశానని తెలిపారు. వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుం దని అన్నారు. జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోవింద రామ్ రాష్ట్ర యువజన సంఘాల సమైక్య అధ్యక్షుడు కోన వేణు గోపాలకృష్ణ రాష్ట్ర ప్రిన్సిపల్ అసోసియేషన్ అధ్యక్షుడు కళింగ కృష్ణ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ పార్కు అభివృద్ధి కోసం మూడు కోట్ల నిధులు



### – టిజి ఐఐసీ చైర్మన్ నిర్మల, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

సంగారెడ్డి టౌన్ సెప్టెంబర్ 3 (జనం సాక్షి) సంగారెడ్డి పట్టణంలోని రాజీవ్ పార్కు అభివృద్ధి కోసం టియు ఎఫ్ఐడిసి, హెచ్ఎండిఏ రూ.3 కోట్ల నిధులతో రాజీవ్ పార్కు అభివృద్ధి చేసి సుందరీకరణగా తీర్చిదిద్దేలా ప్రణాళికలకు శ్రీకారం చుట్టారు. బుధవారం జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ టీజీ ఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి రాజీవ్ పార్క్‌ను సందర్శించి అక్కడ సమస్యలను పరిశీలించారు.

లైటింగ్, టాయిలెట్ బ్లాక్, ల్యాండ్ స్కేపింగ్ చేయించాలని కలెక్టర్‌కు వివరించిన అధికారులు రాజీవ్ పార్క్‌లో ఉన్న మ్యూజికల్ ఫౌంటేన్, వాకింగ్ ట్రాక్‌ను పునరుద్ధరం చాలని అధికారులకు సూచించిన కలెక్టర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సంగారెడ్డి ప్రజలకు ఆహ్లాదం అందించేలా రాజీవ్ పార్క్‌ను తీర్చిదిద్దిన విషయాలను జగ్గారెడ్డి కలెక్టర్ తెలిపారు. పార్క్‌ను ఆనుకుని ఉన్న స్విమ్మింగ్ పూల్, దానికి ఆనుకుని ఉన్న భూమిని కలుపుకుని డెవలప్‌మెంట్ పార్క్‌ను ఆనుకుని ఉన్న ఏకరన్నర స్థలంలో మినీ పాండ్, పెడల్ బోట్స్ ఏర్పాటు చేసేలా డిజైన్ చేయాలని అధికారులకు సూచించిన కలెక్టర్ స్విమ్మింగ్ పూల్, టాయిలెట్స్, డ్రెస్సింగ్ రూమ్‌ల రిపేర్ కోసం నిధులు కావాలని కలెక్టర్‌ను కోరిన అధికా రులు స్విమ్మింగ్ పూల్‌లో మహిళలకు, పురుషులకు వేర్వేరుగా టైమింగ్స్ ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గారెడ్డి హెచ్ఎండిఏ అధికారులు మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీ

### - గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య



రాయికోడ్, సెప్టెంబర్ 3,(జనం సాక్షి) మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన 163 మంది లబ్ధిదారులకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య ఆత్మ కమిటీ చైర్మన్ కర్నూర్ రావు,మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్ తాసిల్దార్ ఆశాజ్యోతి ఎంపీడీవో ఎంఏ షరీఫ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింలు పలువురు ప్రజా ప్రతినిధులతో కలిసి బుధవారం నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలైన లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే అన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ఆదేశాలతో మండలంలోని లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు అందించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు అందరు సద్వినియోపరుచుకోవాలని ఆయన కోరారు. అనంతరం 13 మంది లబ్ధిదారులకు 5 లక్షల 15 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విదర్భన్ రెడ్డి వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు కేదార్నాథ్ పాటిల్ ఎం యేసయ్య యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్ నాయకులు ఒగ్గు శ్రీనివాస్ ఎం శివకుమార్ భీమన్న జి విట్టల్ నల్లోల ఆగమయ్య రవి పాటిల్ ఎండి రఫీక్ ఆయా శాఖల అధికారులు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గణేశుడి ఆశీస్సులతో ప్రజలంతా క్షేమంగా ఉండాలి

### కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గుప్తా



కౌడిపల్లి సెప్టెంబర్ 3, (జనంసాక్షి) మండల కేంద్రమైన కౌడిపల్లిలో పిఎన్‌జి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, ఆర్ఎంపీ డాక్టర్ రవి, అన్నసంతర్పణ నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు వినా యకుని వద్ద నియమనిష్టలతో పూజలందుకున్న వినాయకుని వద్ద భక్తుల రద్దీ నెలకొంది. తొమ్మిది రోజులపాటు నిత్య పూజలు అందుకున్న గణేశుడు 9వ రోజు నిమజ్జనం ఉన్నందున 9 రోజులలో ఒకరోజు అన్నదాన కార్య క్రమం నిర్వహించడం ప్రతియేటా జరుగుతుంది అన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేసి భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ వినాయకుని కృపా కటాక్షంతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు సతీష్, శేఖర్, ప్రవీణ్, రాజు, ధన్ రుత్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**అల్లాదుర్గం సెప్టెంబర్ 3 (జనంసాక్షి)**
ఇటీవల భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని బట్టి కుంట చెరువు కట్ట తెగిపోవడం వల్ల నష్టపోయిన వరి పంటలను జిల్లా కలెక్టర్ బుధవారం సందర్శించి పరిశీలించారు. అలాగే మండలంలోని గడి పెద్దాపూర్ గ్రామంలో వరదల వల్ల దెబ్బతిన్న పత్తి పంటలను ఆయన పరిశీలించారు. అల్లాదుర్గంలో బట్టికుంట చెరువు కట్ట తెగిపోవడంతో చెరువులో నీరంతా పంట పొలాల మీదుగా పెద్ద ఎత్తున పారడంతో చెరువులోని నల్ల మట్టి పొలాలపై వేయడంతో కలెక్టర్ స్వయంగా పొలాల్లోకి నడుచుకుంటూ పోయి పరిశీలించారు. అల్లాదుర్గంలోని పంటలు నష్టపోయిన రైతులను స్వయంగా మాట్లాడి తెలుసుకున్నారు. అలాగే అల్లాదుర్గం బీటీ రోడ్డు ఈ వర్షాలకు కొట్టుకపోవడంతో రోడ్డంతా గుంతల మయంగా మారి ఈ రోడ్డుపై నుండి నీరు ప్రవహిస్తుండడంతో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నీళ్లల్లో నడుచుకుంటూ పోయి ప్రమాదకరంగా ఉన్న గుంతలను చూసి పెద్ద గుంతల వద్ద పెద్ద కట్టెను ఏర్పాటు చేయాలని గ్రామ సెక్రటరీ ప్రభాకర్ ను ఆదేశించారు. రోడ్డుపై నుండి నీరు బాగా ప్రవహించడంతో నీరు ఆగిన తర్వాతనే చెరువు కట్ట మరమ్మత్తు చేయడానికి ఆస్కారం



ఉంటుందని రైతులకు తెలిపారు. అనంతరం గడి పెద్దాపూర్‌ను సందర్శించి గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంటను చూశారు. వరదల ప్రభావానికి పత్తి పంటలపై ఇసుక, నల్ల మట్టి వేయడంతో పంటలన్నీ నష్టపోయాయని రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోయారు. దీంతో స్పందించిన జిల్లా కలెక్టర్ ఎకరాకు 33 శాతం నష్టపోయిన వారి పేర్లను పరిగణలోకి తీసుకొని వారి నివేదికలను ప్రభుత్వానికి పంపాలని వ్యవసాయ అధికారి రాజేష్ కుమార్ ను ఆదేశించారు. అల్లాదుర్గ మండలంలో పంటలు ఎంత మేరకు నష్టపోయాయని వ్యవసాయ అధికారికి జిల్లా కలెక్టర్ ప్రశ్నించగా మండలంలో 33% వరి, పత్తి పంటలు 200ల ఎకరాల వరకు పంటలు నష్టపోయినట్లు వ్యవసాయ అధికారి తెలిపారు. గ్రామాల్లో పంటలు నష్ట పోయిన భూముల వద్దకు స్వయంగా వ్యవసాయ శాఖ అధికారులు పోయి ఎకరాకు 14 గుంటలు నష్టపోతే నివేదిక తయారు చేయాలని ఫీల్డ్ లెవెల్ ను తప్పకుండా పరిశీలించి నివేదికను ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్ సూచించారు. రైతులు నష్టపోయిన వివరాలు కరెక్ట్ గా ఉండాలని తెలిపారు. వర్షాల వల్ల భూములలో పంటలు పెట్టే పరిస్థితి లేదని లేదని రైతులు తెలిపారు. కొన్ని భూములలో పంటలు ఎర్రబడ్డాయని వీటి నివారణకు వ్యవసాయ శాఖ అధికారుల సలహా సూచనలు రైతులు పాటించాలని తెలిపారు. వ్యవసాయ అధికారులు కూడా పంటలపై ప్రత్యేక దృష్టి సారించి పంటలకు తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు వివరించాలని కలెక్టర్ ఆదేశించారు. అల్లాదుర్గం రోడ్డుపై సారవంతమైన మట్టి పెట్టడంతో వాటర్ ఫ్లో తగ్గకపోవడంతో రోడ్లపై గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి గ్రామస్తులు తీసుకపోగా, రోడ్డుపై నుండి నీరు ప్రవహించడం తగ్గుతే కట్ట మరమ్మతులు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో చంద్రశేఖర్, అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, వ్యవసాయ శాఖ ఇన్చార్జి ఏడిఏ రాంప్రసాద్, ఏవో రాజేష్ కుమార్, ఏఈఓ నవీన్ కుమార్, గడి పెద్దాపూర్ ఏఈఓ విట్టల్ రావు, అల్లాదుర్గం సెక్రటరీ ప్రభాకర్, రైతులు మున్నూరి సత్యనారాయణ, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.



## టెక్నాలజీ వినియోగించుకోవాలి

**పాపన్నపేట, సెప్టెంబర్ 3 (జనంసాక్షి) :** ఫోటో ఎక్స్ పోను ప్రతి ఫోటోగ్రాఫర్ వినియోగించుకోవాలని ఫోటో,వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మల్లగొని నర్సాగౌడ్,ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం పాపన్నపేట వనదుర్గా భవాని స్టూడియోలో ఎస్.ఐ శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి నిటలాక్షప్ప చేతుల మీదుగా హైదరాబాద్ ఫోటో ఎక్స్పో వాల్ పోస్టరును విడుదల చేశారు. అనంతరం సంఘం నాయకులు మాట్లాడారు. నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవడానికి హైదరాబాదులో సెప్టెంబర్ 19,20,21తేదీ లలో వివిధ కెమెరాల పనితీరు,ప్రదర్శన ఉంటుందన్నారు. ఏఎస్ఐ దేవిదాస్,మాజీ మండల కో ఆప్షన్ గౌస్,నాయకులు దుర్గేష్,ప్రవీణ్,ఫోటోగ్రాఫర్లు ఉమా మహేశ్వర్, దాసరి శ్రీకాంత్,రాము ఉన్నారు.

## ఉన్నత పాఠశాల ఆకస్మికంగా తనిఖీ

- ప్రత్యేక అధికారి అనిల్ కుమార్



**నిజాంపేట్ సెప్టెంబర్ 3 (జనం సాక్షి) :** మినీ గురుకులం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ప్రత్యేక అధికారి అనిల్ కుమార్, ఎంపీడీవో సంగ్రామ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలకు రోజు హాజరయ్యేలా చూడాలన్నారు. వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. వచ్చే వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని అన్నారు. గురుకుల పాఠశాలలో ప్రభుత్వ మేనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు చిత్రపటానికి పాలాభిషేకం

**బెజ్జంకి,సెప్టెంబర్03,(జనంసాక్షి):**
మండలకేంద్రంలో బుధవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. పార్టీలో క్రమశిక్షణ తప్పితే చర్యలు తప్పవని, కేసీఆర్ మాటే తమకు శిరోధార్యం అని, కొంత కాలంగా ఎమ్మెల్సీ కవిత క్రమశిక్షణ ఉల్లంఘించటమే కాకుండా పార్టీకి నష్టం చేకూరేలా వ్యవహరించిందని, సొంత కూతురు అయిన కవిత ను సస్పెండ్ చేసి పార్టీ ముఖ్యం అని,సస్పెన్షన్ స్వాగతిస్తు న్నామన్నామని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి,చింతకింది శ్రీనివాస్ గుప్తా,మాజీ సర్పంచ్లు చింతల పల్లి సంజీవ రెడ్డి,అన్నాడి సత్యనారాయణ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు దుంబాల రాజా మహేందర్ రెడ్డి,కొమిరే మల్లేశం గౌడ్,ముక్కిస రాజిరెడ్డి, ముక్కిస తిరుపతి రెడ్డి,బోయినపల్లి శ్రీనివాస్ రావు,నలువాల స్వామి, కర్రావుల మల్లేశం, ఎలుక దేవయ్య, గుబిరే మల్లేశం,పాక్స్ వైస్ చైర్మన్ బండి రమేష్,అన్నాడి శ్రీనివాస్ రెడ్డి, వంగల నరేష్,తిప్పారపు మహేష్,ఒగ్గు దేవ రాజు, బిగుళ్ళ మోహన్,ఘనపురం తిరుపతి, మామిండ్ల తిరుపతి,ముక్కిస అంజిరెడ్డి, లింగాల అర్జున్,బామండ్ల లక్ష్మణ్, రావుల అనిల్,కొకుల రాజు పాల్గొన్నారు.



## గణేష్ ఉత్సవాలను ఆనందంగా జరుపుకోవాలి

### మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి

**మెదక్, సెప్టెంబర్ 3 (జనం సాక్షి):**
గణనాధుని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం మెదక్ పట్టణంలోని శాంతినగర్ లో శాంతి గణేష్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడికి మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండప నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నం వడ్డించారు. సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ వినాయకుడికి భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తే వారికి విఘ్నాలను తొలగిస్తాడని అన్నారు. ప్రజలు ఆనందంగా గణేష్ నవరాత్రులను జరుపుకోవాలని మండప నిర్వాహకులకు సూచించారు. సందర్భంగా స్థానిక మున్సిపల్ మాజీ కౌన్సిలర్ యశోద



కృష్ణ గౌడ్ మాజీ ఎమ్మెల్యే ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, కో కన్వీనర్ కృష్ణ గౌడ్, న్యాయవాది జీవన్ రావు,నాయకులు ప్రభు రెడ్డి, గణేష్ మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కవిత సస్పెన్షన్‌ను స్వాగతిస్తున్నాం

**- మండల బీఆర్ఎస్ నాయకుడు శివరాజ్ పాటిల్ పటేల్**

**కృష్ణ, సెప్టెంబర్ 3 (జనం సాక్షి):**
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం పార్టీ శ్రేయస్సు, కార్యకర్తల బాగోగులు దృష్టిలో ఉంచుకునే నిర్ణయం తీసుకుంటారని గత కొంతకాలంగా కవిత తీరుపై అసంతృప్తి నేపథ్యంలో కవితను మంగళవారం బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయడం స్వాగతిస్తున్నా మని కృష్ణ మండలం బిఆర్ఎస్ నాయకుడు గురుజాల శివరాజ్ పాటేల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి నష్టం చేసే



కార్యక్రమాల పైన ఎవరూ చేసిన ఎంతటి వారు చేసిన సహించేది లేదని, పేగు బంధం కంటే పార్టీ గొప్పదని కవితా సస్పెండ్ తో నిరూపణ అయిందని అన్నారు. కేసీఆర్ గతంలోనే చెప్పారు బిఆర్ఎస్ అంటే తెలంగాణ నాలుగు కోట్ల పైగా ఉన్న తెలంగాణ ప్రజల పార్టీ, పార్టీతో తప్పు చేస్తే ప్రతి ఒక్కరికి ప్రశ్నించే అధికారం ఉంటుందని పార్టీ వ్యతిరేక పనులు చేస్తే ఎంతటి వారు అయినా తెలంగాణ ప్రజలు శిక్ష విధిస్తారని కవిత సస్పెండ్ తో నిరూపణ అయిందని అన్నారు. తెలంగాణ కోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డాడు నేడు పార్టీ కోసం కన్నా బిడ్డను వద్దనుకున్న గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు.

## వట్టిపల్లి ఎంఈఓగా రంజిత్ కుమార్

**వట్టిపల్లి సెప్టెంబర్ 3 (జనం సాక్షి)**
వట్టిపల్లి మండల విద్యాధికారిగా రంజిత్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం ఏర్పాటుచేసిన పిఆర్టియు టిఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నియామకమైన ఎంఈఓ రంజిత్ కుమార్ మరువెల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సాయి లీలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి స్టీవెన్ సాంగ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు సిద్దేశ్వర్ , మురళీధర్, జిల్లా బాధ్యులు శ్రీనివాస్, మండల శాఖ అధ్యక్షులు దిగంబర రావు, మండల ప్రధాన కార్యదర్శి నర్సింలు, విజయ్ కుమార్, నాగయ్య, అంజయ్య, రాములు, సుధాకర్, శ్రీరాములు, యాదగిరి, శ్రీశైలం, అనిల్ కుమార్, బాలరాజు, రవీందర్ ,సంగమేశ్వర్ ,సౌజన్య, సుజాత, కవిత, సాధన పాల్గొన్నారు.



## బుక్స్ రికార్డ్స్ మాయం అంటూ మత్స్య శాఖ ఏడి ఆరోపణలను ఖండించిన డీ ఎఫ్‌సిఎస్ కమిటీ సభ్యులు



**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లా బుక్స్ రికార్డ్స్ జిల్లా మత్స్య సహకార సంఘం కమిటీ దగ్గర ఉండొచ్చు అని ఎంక్వయిరీ ఆఫీసర్ కమిటీ సమక్షంలో చెప్పడం జరిగింది. ఆ విషయం మీకు, బుక్స్ అన్ని కమిటీ దగ్గరే ఉన్నాయని కూడా తెలియజేయడం జరిగింది. నాగర్ కర్నూల్ జిల్లాలో ఒక కోటి 53 లక్షల చేప పిల్లలకు 80 లక్షల చాప పిల్లలు ఇచ్చానని చెప్తున్నా ఏడి, డీఎఫ్‌సిఎస్ కమిటీ సభ్యులు గతం నుంచి మీరు ఇచ్చిన చేప పిల్లల లిస్టు ఇవ్వమని అడిగితే ఎందుకు ఇవ్వడం లేదు చేప పిల్లలు చెరువులో పంపిణీ తర్వాత ఆ డాటాని అంతా కూడా మీరు ఆన్లైన్లో నమోదు చేసి మీ దగ్గరే రికార్డు ఉంటుంది మత్స్యకారులకు తప్పుడు సమాచారం ఎందుకు ఇస్తున్నారు. 235 సొసైటీ అధ్యక్షుల నుంచి డిఎఫ్‌సి ఖాతాలోకి భారీగా నగదు జమ అవుతుంది అదంతా ఎవరి అకౌంట్లోకి వెళ్తున్నాయని ఆరోపణలు చేస్తున్న ఏడి డిసిసిబి బ్యాంకు ఖాతా జాయింట్ అకౌంట్ అని మీకు తెలియదా ఖాతా బుక్కు చెక్కు బుక్కు ఆఫీస్ బీరువాలో ఉన్నాయని మీకు తెలియదా 223 సొసైటీల షేర్ అమౌంట్ 2,45,300 రూపాయలు భద్రంగా డీసీజీబీ బ్యాంకులో ఉన్నాయని సంగతి మీకు తెలియదా నీకు లాగా మత్స్యకారులను మభ్యపెట్టి లక్షల రూపాయలు దోచుకోవడానికి మేము రాలేదు మత్స్య కారుల సంక్షేమం బాగుకోసం కంకణ బద్ధులమై నిష్టగా పనిచేస్తున్నాము మా మీద మీ ఆరోపణలు మానుకోండి ఏ డి, జిల్లాలో మీ అవినీతి బాగోతం అంతా మత్స్యకారులకు తెలిసి ఆఫీసుకు ఎవరు రావడం లేదు మీరు చేస్తున్న వ్యవహారాన్ని అందరూ గమనించి ఇప్పటికే రెండుసార్లు రోడ్డు ఎక్కి ధర్నా రాస్తారోకోలు చేశారు. మత్స్యకారులు ఇంకా మీకు సోగి రాలేదా ఏ డీ, మత్స్యకారులను విడదీసి విభజించి పాలించి కోర్టులు, పోలీస్ స్టేషన్లో, చుట్టూ తిప్పుతూ లక్షల రూపాయలు నష్టపరుస్తున్నారు. డెత్ క్లెయిమ్స్ పేరుతో,కొత్త సభ్యత్వాల పేరుతో, స్కిల్ టెస్ట్ ల పేరుతో, లీజు రకం, అమౌంట్, పేరు మీద లక్షల రూపాయలు వసూలు చేస్తూ అవినీతికి పాల్పడుతూ మత్స్యకారులను తప్పుదోవ పట్టిస్తున్న మీరు ఇప్పటికైనా మీ వ్యవహార శైలి ఏకపక్ష నిర్ణయాలు మానుకోవాలని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలోడి ఎఫ్ సి ఎస్ చైర్మన్ వాకిటి ఆంజనేయులు, డైరెక్టర్స్ కేసరపు వెంకటయ్య, ఆవుల ఈశ్వర్, బొమ్మసాని సత్యనారాయణ, గొడుగు బాలచందర్, బజారు మంజుల రాముడు, తిమ్మాజిపేట ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కావలి లక్ష్మయ్య, మల్కాపురం సొసైటీ అధ్యక్షులు, చంద్రశేఖర్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## మానవపాడులో అలరించిన జబర్దస్త్ టీం, యూట్యూబర్ రన్నింగ్ రాజా

### - కృష్ణా నదిలో నిమజ్జనం

**మానవపాడు, సెప్టెంబర్ 03 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండల కేంద్రంలోని.. నాగులకుంట కాలనీ వారు నిర్వహించిన వినాయక నిమజ్జనం ఉత్సవం బుధవారం సాయంత్రం కనుల పండువగా సాగింది. ఈ నిమజ్జనం ఉత్సవానికి యూట్యూబర్ హాస్య నటుడు రన్నింగ్ రాజా, జబర్దస్త్ నాటులు హర్షిత, సుధా పాల్గొని అకర్షితులుగా నిలిచారు. వారు చేసిన కామెడీలు, డాన్సులు మండలంలో ఎంతో ఆకట్టుకున్నాయి. రన్నింగ్ రాజా తో యువకులు సెల్ఫీ తీసుకుంటూ ఎంజాయ్ చేసి వారి స్టేటస్ లో పెట్టుకున్నారు. మొదటిసారి మానవపాడు మండల కేంద్రానికి నటులు రావడంతో గ్రామస్తులు మర్యాదపూర్వంగా వారిని సన్మానించుకున్నారు. నిమజ్జనం ఉత్సవం రాత్రి 9 గంటలకు నిర్వహించి గణనాథుడిని బీచుపల్లి లోని పున్నాక్షత్రానికి తరలించి కృష్ణ నదిలో నిభజనం చేస్తామని నాగులకుంట కాలనీ సభ్యులు తెలిపారు.



## జీపీఓ అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీకి ఏర్పాట్లు

### - జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 03 (జనం సాక్షి)**
జీపీఓ పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఈ నెల 5వ తేదీన హైదరాబాద్ హైటెక్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందజేయనున్నాట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వ హించారు. ఈ కాన్ఫిరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడు తూ సంగారెడ్డి జిల్లా నుంచి మొత్తం 239 మంది అభ్యర్థులు ఎంపికైనట్లు వివరించారు. ఇందులో స్థానిక కోటా



కింద 209, స్థానికేతర కోటా కింద 10 పోస్టులు కేటాయించగా, అదనంగా 20 పోస్టులను మెదక్ జిల్లాకు అలాట్మెంట్ చేసినట్లు వివరించారు. అభ్యర్థుల రవాణా సౌకర్యం కోసం ఉచిత బస్సులు, లైజన్ అధికారు లను, పోలీస్ సిబ్బందిని నియమిస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు. అభ్యర్థులు మధ్యాహ్నం 2 గంటలలోపు హైటెక్స్‌కు చేరుకోవాలని సూచించారు.

## ప్రజెంటేషన్ పాఠశాలలో ఘనంగా పోషక ఆహారాల వారోత్సవాలు

**చేర్యాల సెప్టెంబర్ 03 (జనంసాక్షి) :**




పోషకాహారాలు తీసుకొని ఆరోగ్యంగా జీవించాలని చేర్యాల ప్రజెంటేషన్ హైస్కూల్ ప్రిన్సిపల్ జ్యోతి తెలిపారు. బుధవారం పోషక ఆహార వారోత్సవాన్ని పుంస్కరించుకొని విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందజేసి అవగహన కల్పిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థుల ఎదుగుదలకు పోషకాహారం అధ్యయనాలతో విజయానికి కీలకంగా ఉపయోగపడుతుందని అన్నారు. పండ్లు, కూరగాయలు ధాన్యాలు పాలు ప్రొటీన్లతో కూడిన సమతుల్య భోజనం చేయడం వల్ల బలంగా ఎదగడానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు.

## వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**అల్లాదుర్గం సెప్టెంబర్ 3 (జనం సాక్షి) :**



ఈనెల 19 20 21వ తేదీలలో హైదరాబాదులో నిర్వహించే ఫోటో ఎక్స్పో కార్యక్రమం వాల్ పోస్టర్ స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు తహశీల్దార్ మల్లయ్య ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్, పాపయ్య, బసవరాజ్, రవి, డేవిడ్, వీరు, అంజి, నాగరాజు, గఫర్, పార్థు తదితరులు పాల్గొన్నారు.




## విజేతలకు బహుమతులు అందజేత

**అల్లాదుర్గం సెప్టెంబర్ 3 (జనంసాక్షి)**
విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొప్పుల శేషా రెడ్డి అన్నారు. క్రీడలు ఆడటం వల్ల శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని మంచి స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందన్నారు. మండలం లోని ముస్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి క్రీడ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శేషారెడ్డి, తహశీల్దార్ మల్లయ్య, ఎంఈఓ ధనుంజయ, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు ,విద్యార్థులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్

### ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
నారాయణపేట జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజలకు రక్షణ, సెన్సాఫ్ సెక్యూ రిటీ, భద్రతాభావం కల్పించడం కోసం ఉత్సవా లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకు ండా ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది అని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. బుధవారం గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబి పండగల సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లా పోలీసు అధికారులు సిబ్బందితో కలిసి నారాయణ పేట జిల్లా కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో సత్య నారాయణ చౌరస్తా నుండి ఫ్లాగ్ మార్చ్ ప్రారంభించి, గణేష్ మార్గం నుండి, అంబా భవాని టెంపుల్, మహంకాళి టెంపుల్, మాసు మల్లీ దర్గా, హజారీ హెూటల్, బార్పేట్, బువ్వమ్మ గుట్ట దర్గా, గుడ్ లక్ కమాన్, సరఫ్ బజార్, మెయిన్ చౌక్, గొడుగు గేరీ, ఓల్డ్ బస్టాండ్, ఆర్డీఓ ఆఫీస్ ఎస్పీ ఆఫీస్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గణేష్



నవరాత్రి ఉత్సవాలు నారాయణపేట జిల్లాలో మొదటగా ఉట్కూరులో 4,5 వ తేదీలో, నారాయణపేటలో 5,6 వ తేదీలో నిర్వహించడం జరుగుతుంది.

అలాగే 8 9వ తేదీల్లో మిలాద్-ఉన్-నబి ర్యాలీ నిర్వహించడం జరుగుతున్నందున ఉత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, పండగలను సోదరభావంతో శాంతియుతంగా జరుపుకోవాలని, పండుగల సమయంలో కుల మతాలకతీతంగా మతసామరస్యాన్ని చాటాలని ఎస్పీ తెలిపారు. గణేష్ ఉత్సవాల శోభ యాత్రలకు పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఉత్సవాలలో ఎవరైనా గొడవలు సృష్టించాలని చూస్తే ఉపేక్షించేది లేదని అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. ఫ్లాగ్ మార్చ్‌లో అదనపు ఎస్పీరియాజ్ హూల్ హాక్, డి.ఎస్.పి నల్లపు లింగయ్య, సీఐ శివశంకర్, నరసింహ, ఎస్సైలు ఫ్లటున్స్, జిల్లా ఆర్మూడు రిజర్వ్ పోలీసులు పాల్గొన్నారు.

# అరు గ్యారంటీలు అమలు కొరకు పోరాటం చేస్తాం

**హామీల అమలుకై ఎంజేఆర్ పాదయాత్ర**

**మధారం నుండి ఉర్కొండ ఎమ్మార్వో ఆఫీస్ వరకు**

**పేదల ఉసురు తలుగుతుంది : బిజెపి రాష్ట్ర నేత తల్లోజు ఆచారి**





**ఉర్కొండ సెప్టెంబర్ 03, (జనం సాక్షి)** ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు పోరాడుతామని హామీల అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిదని అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. బుధవారం రోజు ఉరుకొండ మండల పరిధిలోని రాచాలపల్లి నుండి మాదారం బీటి రోడ్డు పనుల ప్రారంభించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని బిజెపి రాష్ట్ర నాయకులు జనార్దన్ రెడ్డి అధ్వర్యంలో వందలాది కార్యకర్తలతో కలిసి పాదయాత్రగా మండలకేంద్రనికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జనార్దన్ రెడ్డి మాట్లాడుతు ఉచిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని,స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. పాదయాత్రకు మద్దతుగా ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ బిసి మాజీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి పాల్గొని ప్రసంగించారు.అంతకుముందు బిటి రోడ్డు నిర్మించాలని పాదయాత్ర నిర్వహించుకుంటూ వస్తూ ఉరుకొండ మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని తాహసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం తల్లోజు ఆచారి మాట్లాడుతూ హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరితమైన వాగ్దానాలు చేసి గద్దెనెక్కిందని ఆరు గ్యారెంటీలను తుంగలో తొక్కి కాలయాపన చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై హామీలు అమలు చేసే వరకు పోరాడుతామని రానున్న స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోమహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,బిజెపి మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్,బీజేపీ సీనియర్ నాయకులు లక్ష్మా రెడ్డి, రాజేశ్వర్, సాహితీ రెడ్డి,దుర్గాప్రసాద్, నర్సింహా, రాంచంద్రారెడ్డి, రాంభూపాల్ రెడ్డి, పరుశరామ్,ఆంజనేయులు, బ్రహ్మ చారి, కానుగుల బుచ్చయ్య, సుందర్ రెడ్డి,సందీప్, కొమ్ము శ్రీను,గోపి బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి గురై మృతి



**రేవల్లి, సెప్టెంబర్ 03 (జనంసాక్షి)** కేఎల్ఐ సాగునీటి కాలువలో వ్యవసాయ పనుల కోసం దింపిన మోటారు కు నాచు తీయడానికి వెళ్లి శాగల రాములు అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం శాగల రాములు, భార్య మన్నెమ్మ వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు ఆంజనేయులు, అశోక్ కలరు. వ్యవసాయ పనుల నిమిత్తం ప్రతిరోజు పొలం దగ్గరికి రైతు రాములు వెల్తుం వారు. ఎప్పటిలాగానే బుధవారం పొలం దగ్గరికి వెళ్లి, సాయంత్రం కుమారుడు ఆంజనేయులు 4:30 నిమిషాల ప్రాంతంలో ఇంటి దగ్గరికి వెళ్ళమని చెప్పగా మోటారు ఆఫ్ చేసి వెళ్తానని చెప్పి మోటార్ దగ్గరికి వెళ్లి విద్యుత్ గురై అక్కడికి అక్కడే మరణించాడు. కొద్దిసేపటి తర్వాత మోటారు దగ్గరికి వెళ్లిన రాములు తిరిగి రాకపోయేసరికి ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఎట్టకపోవడంతో అనుమానం వచ్చిన చిన్న కుమారుడు ఆంజనేయులు వచ్చి పొలం అంతా వెతికినా, కనిపించకపోవడంతో చివరకు మోటార్ దగ్గరికి వెళ్లి చూడగా నీళ్లలో తేలుతూ కనిపించాడు. వెంటనే ఒడ్డుకు చేర్చి కుటుంబ సభ్యులకు గ్రామస్తుల కు సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

**ముగిసిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలు**

**మునిపల్లి మండల విద్యాధికారి భీమ్ సింగ్**





**సంగారెడ్డి, సెప్టెంబర్ 03 (జనం సాక్షి)** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మునిపల్లి మండల విద్యాధికారి భీమ్ సింగ్ విద్యార్థులకు సూచించారు. మునిపల్లి మండల స్థాయిలో నిర్వహించిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలు బుధవారం లింగంపల్లిలో ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి భీమ్ సింగ్ అధ్యక్షత వహించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటుగా క్రీడల్లో రాణించి మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. క్రీడల్లో గెలుపు ఓటమిలో సహజమని ఓడినవారు నిరాశ పడకుండా గెలుపు కోసం ప్రయత్నించాలని ఎంఈఓ విద్యార్థులకు సూచించారు.

## నాడు చందమామ .. నేడు చరవాణి




**- మెదక్ అదనపు ఎస్పీ మహేందర్**

**పాపన్నపేట, సెప్టెంబర్ 3 (జనంసాక్షి) :** మనం చదివిన చదువు పది మందికీ ఉపయోగపడాలని మెదక్ అదనపు ఎస్పీ మహేందర్ పేర్కొన్నారు. బుధవారం పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహిళాల భద్రత,సైబర్ నేరాల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. యువత డ్రగ్స్,సిగరెట్, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ నిర్మూలన,షీ టీం అధికారులు మాట్లాడుతూ .. మాదక ద్రవ్యాల వాడకంతో కేంద్ర నాడీ వ్యవస్థపై ప్రభావం చూపి ఆరోగ్యం దెబ్బతిస్తుందన్నారు. సైబర్ క్రైమ్ డిఎస్పీ సుభాష్ చంద్రబోస్,షీటీం ఏఎస్ఐ వెంకటయ్య,ప్రమీల,సాయికిరణ్,యాంటీ నార్కోటిక్ డ్రగ్స్ అధికారి సతీష్,పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు,అధ్యాపకులు స్టూడెంట్ కౌన్సిలర్ సంతోష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## చేర్యాలలో మహా అన్నదానం కార్యక్రమం



**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 03 :** చేర్యాల పట్టణంలో లక్ష్మి పరపతి సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం బీజేపీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్ సహకారంతో అన్నదానం చేశారు. అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అన్నారు. సుమారు 1000 మందికి పైగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నట్టు తెలిపారు.

## సీఎం రేవంత్ దిష్టిబొమ్మ దహనం

**నంగునూరు, సెప్టెంబర్ 2 (జనం సాక్షి)** కాలేశ్వరం ప్రాజెక్టు విచారణలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావులపై సిబిఐ విచారణకు కాంగ్రెస్ ప్రభుత్వం సిఫార్సు చేయడాన్ని నిరసిస్తూ నంగునూరు మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మంగళవారం ఆందోళనకు దిగారు.మండలంలోని పాలమాకుల వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసన తెలిపారు. ఈ నిరసనలోభాగంగా సిద్దిపేట-హన్మకొండ ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ కార్యకర్తలు రాస్తా రోకో నిర్వహించారు. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. బిఆర్ఎస్ నాయకులు దువ్వల మల్లయ్య, వేముల వెంకటరెడ్డి, కిష్టారెడ్డి, కూతురు రాజిరెడ్డి , షరీఫ్, ఐలయ్య, వేణు చక్రవర్తి మాజీ సర్పంచ్లు,ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు,బిఆర్ఎస్ యువజన నాయకులు,విద్యార్థి విభాగం నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గణపతి పూజలు

**కొల్చారం, జనం సాక్షి :** ఏ శుభకార్యం తలపెట్టిన మొదటగా పూజింపబడే ఆ మహాగణపతి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్టు తుక్కాపూర్ మాజీ సర్పంచ్ శివప్పగారి మాధవి శ్రీశైలం తెలిపారు. గ్రామంలోని హనుమాన్ మందిరం లో శివ



గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్నేశ్వరునికి శివప్పగారి హనుమమ్మ, సంగమేశ్వర్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు నిఖిత భక్తులు పాల్గొన్నారు.

## నిమర్జనం ఏర్పాట్లను పరిశీలించిన పోలీసు అధికారులు

**చేర్యాల సెప్టెంబర్ 03 (జనంసాక్షి) :** విఘ్నేశ్వర ఉత్సవాల్లో భాగంగా చేర్యాల పట్టణంలో అత్యధిక వినాయక మండపాలు ఉండడంతో పట్టణంలోని పెద్ద చెరువు వద్ద జరిగే నిమర్జనం ఏర్పాట్లను చేర్యాల సిఐ లక్కేపురం శ్రీనివాస్ చారి, ఎస్సై వేముల నవీన్ బుధవారం ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు తెలిపారు.

